




# సూర్య

## చిత్తూరు | తిరుపతి

సోమవారం | 11 మార్చి 2024 | పేజీలు 10

### అయ్యా కలెక్టర్..

# పైసలు ఇస్తేనే అక్కడ పని !

- అవినీతిపరుల వరదాయినిగా పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం
- నిదరోతున్న ఉన్నత నిఘా దర్యాప్తు సంస్థలు .. ?
- అటకెక్కిన ప్రభుత్వ జిల్లా అధికారుల పర్యవేక్షణ
- ప్రతి అధికారికి నెలసరి మామూళ్లంటూ బాహాటంగా విమర్శలు
- చర్యలు తీసుకునే నిజాయితీ అధికారి కోసం క్రయ , విక్రయ దారుల నిరీక్షణ

**పాకాల, మేజర్‌న్యూస్**

ప్రభుత్వ ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపం...అవినీతిని నియంత్రించే ఉన్నత దర్యాప్తు సంస్థల మొద్దునిద్ర వెరసి పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అవినీతికి అడ్డగా మారిపోయింది. కార్యాలయానికి ముందుభాగంలో ఉన్న డాక్యుమెంట్ రైటర్లు దళారులు అవతారం ఎత్తి విచ్చలవిడిగా ప్రజల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. పాకాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు ప్రతి రోజు భూమి,ప్లాట్లు రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన విక్రియదారులను ఆర్థికంగా వేధిస్తున్న సబ్ రిజిస్ట్రార్, డాక్ మెంట్ రైటర్లు ఆర్థిక వేధింపులు నుంచి తిరుపతి జిల్లా కలెక్టర్ కాపాడాలని పలువురు విక్రియదార్లు, కొనుగోలు దారులు విజ్ఞప్తి చేస్తున్నారు. పాకాల సబ్ రిజిస్ట్రార్ ,స్టాంపులు కార్యాలయంలో ప్రతిరోజు స్థిరాస్థులు,ప్లాట్లు, రిజిస్ట్రేషన్ నిమిత్తం ప్రజలు తరలిరావడం అనువాయితిగా మారింది.అయితే దీనిని ఆసరాగా తీసుకున్న సబ్ రిజిస్టర్, డాక్యుమెంట్ రైటర్లు కలసి స్థిరాస్తులు ,ప్లాట్లు రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారినుంచి ఆడిడిగినంత నగదు ఇవ్వకుంటే ఎదో ఒక కొర్రీ పెట్టి ఫైళ్లు పెండింగ్ పెట్టి మానసికంగా వేధిస్తున్నరని భూమి,ప్లాట్లు,విక్రియా,కొనుగోలు దార్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 2 లో..






### ఎస్వీయూలో

# పనిచేయని ఉద్యోగులు

**మధ్యాహ్నం దాటితే విధులకు రాం రాం... అంటి ముట్టనట్లుగా ఉన్నతాధికారులు వ్యవహారం... ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాలు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో బోధన, బోధనేతర సిబ్బంది విధులకు సక్రమంగా హాజరు కాలేదని విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా అకాడమిక్ ఫైనల్ సెక్షన్ కొన్ని విభాగాలలో బోధన, బోధనేతర సిబ్బంది విధులకు సక్రమంగా హాజరు కాలేదని తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా పరిపాలన భవనంలోని జీతాలను విడుదల చేసే ఫైనాన్షియల్ ఆఫీసర్ మధ్యాహ్న సమయంలో అస్సలు విధులకు హాజరు కారని అపవాద ఉంది. అయితే పరిపాలన భవనం కొన్ని విభాగాలలో ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగాలలో బోధన, బోధనేతర సిబ్బంది మధ్యా హ్న సమయాల్లో అసలు విధులకు హాజరు కాలేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

4లో..

### శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన టీటీడీ ఈవో ధర్మారెడ్డి



4లో..

### చంద్రగిరిలో చెవిరెడ్డి కుటుంబ పాలనను సాగనంపాల్సిన అవసరం అందరిపై ఉంది : పులివర్తి నాని



3లో..



### శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గోవాయ్,

3లో..





### కుప్పం నియోజకవర్గాన్ని

# అన్ని రకాలుగా అభివృద్ధి చేసాము

**మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

**కుప్పం, మేజర్‌న్యూస్**

ఈ ఐదు సంవత్సరాలలో కుప్పం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని రాష్ట్ర విద్యుత్, అటవీ,గనులు భూగర్భ శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం సాయంత్రం కుప్పం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు రూ. 5 కోట్లతో నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్సీ భరత్, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు యన్, రెడ్డప్ప, పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్‌లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు

4లో..

# వేరు-కు(ళ్ళు)ల్చుతోంది

**విల్ట్ విహారం-టమోటా తోటల సంహారం**
**తెగుళ్ల బారినపడ-టమోటా పంట...**
**తేరుకోని ఉద్యాన శాఖ**
**పొలాల వైపు కన్నెత్తి చూడని ఉద్యాన శాఖ అధికారి**
**భారీగా నష్టపోతున్న టమోట రైతులు...**
**ఉద్యాన శాఖ అధికారి తీరుపై కర్షకుల ఆగ్రహం...**
**పత్తాలేని ఉద్యాన శాఖ అధికారి..సిబ్బంది**

**వి.కోట, మేజర్‌న్యూస్**

పైరు...పూత...పిందె.... పండు దశల్లో విరుచుకుపడుతోంది...నిలువున ముంచేస్తోంది...మందులు పోసిన...పిచికారి చేసిన...పంట నిలువలేకపోతోంది...తెగులు అన్నదాతలకుతికల్ని కోస్తోంది...కళ్ళ ముందు పంట ఎండుతోంది...పట్టించుకునే నాధుడే కరువయ్యారు...కర్షకులు కుదేలవుతున్నారు....తీవ్ర నష్టాలనెత్తికెత్తుకుంటున్నారు...ఉద్యాన శాఖ ఊసేలేదు...సలహాలు..సూచనల..మాటే లేదు...ఫలితంగా విల్ట్ తెగుళ్ళ టమోటా రైతులను ముప్పతిప్పలు పెడుతున్నాయి...అపార నష్టాన్ని మిగులుచుతున్నాయి.



చిత్తూరు జిల్లా పడమటి మండలాల్లో ప్రధానంగా ఉద్యాన పంట టమోటా ప్రసిద్ధి.పలమనేరు డివిజన్ పరిధిలోనీ వి.కోట,బైరెడ్డిపల్లి,పలమనేరు మండలాల్లో అత్యధికంగా రైతులు సాగు చేస్తారు.రభీ సీజన్లో టమోటా సాగుపై అన్నదాతలు దృష్టి పెట్టారు.ఆధునిక విధానాల్లో పంటలు చేపడతారు.అయితే విల్ట్ (వేరు కుళ్ళు తెగులు)అన్నదాతల పాలిట శాపంగా మారింది.టమోటా నారు నాటింది మొదలు..తెగుళ్ల పంటపై తీవ్రంగా దాడి చేస్తున్నాయి...

పైరుదశ..పూత..పిందె...పండు అన్ని దశల్లోనూ ఈ తెగులు పంటను ఆశిస్తున్నాయి.కళ్ళ ముందు మొక్కలు ఎండిపోతున్నాయి.దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.పంట సాగుకు ఎకరాకు సుమారు 1లక్ష రూపాయలకు పైగా పెట్టుబడి పెడుతున్నారు.

పంట నాలుగు దశల్లోనూ తెగుళ్ల విజృంభిస్తున్నాయి.వేరును ధ్వంసం చేస్తున్నాయి .ఒకరోజు కలకలలాడే టమోటా చెట్లు..మరసటి రోజుకే ఎండు ముఖం పడుతున్నాయి.ఏమి జరిగిందో..తెలియక రైతులు అవస్థలు పడుతున్నారు

మిగతా 2 లో..

## ఈనెల 13న బడుగుమాకులపల్లి సంత బహిరంగ వేలం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** జిల్లాలో అతిపెద్ద సంతగా పేరుగాంచిన కెనమాకులపల్లి పంచాయతీలోని బడుగుమాకులపల్లి వారపు సంతకు ఈనెల 13న ఉదయం 10 గంటలకు కెనమాకులపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద వేలంపాట నిర్వహించనున్నట్లు ఆ పంచాయతీ సర్పంచ్ ఏ.వి జయరాం, పంచాయతీ కార్యదర్శి జి.అశ్వత్ నారాయణ లు ఓ ప్రకటనలో తెలిపారు. కెనమాకులపల్లి పంచాయతీకి సంబంధించిన బడుగుమాకులపల్లి వారపు సంత (అంగళ్లు), పశువుల సంత, ఆటో స్టాండ్, గొర్రెలు కోళ్ళు వారపు సంతకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వేలం లో పాల్గొనేవారు నోటిఫికేషన్ నిబంధనలకు లోబడి తమ ధరావత్తు ను " పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ కెనమాకులపల్లి పేరున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆరిముత్తనపల్లి " శాఖ పేరు మీదుగా చెల్లుబాటు అయ్యే విధంగా డిపాజిట్లు చెల్లించి తహసిల్దారుచే జారీ చేయబడిన సాల్వెన్సీ సమర్పించాలన్నారు. ఇందులో భాగంగా బహిరంగ వేలంలో పాల్గొనే వారు తమ డిపాజిట్లను నగదు/ డిడి రూపంలో చెల్లించాలని కోరారు. వారపు సంత, అంగళ్ళ కోసం రెండు లక్షల రూపాయలు సాల్వెన్సీ లేనియెడల 3, లక్షలు, డిపాజిట్ గా నిర్ణయించారు. పశువుల సంత( ఆవుపేడతో సహా) 2 లక్షల రూపాయలు సాల్వెన్సీ లేనియెడల 3, లక్షలు డిపాజిట్ గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఆటోలు ప్రైవేటు వాహనాలకు (గ్రామపంచాయతీ పరిధిలోని రుసుముల వసూలు కోసం) రెండు లక్షలు నగదు చెల్లించాలని సాల్వెన్సీ లేని యెడల 3 లక్షలుగా డిపాజిట్ చేయవలసి ఉంటుందన్నారు. గొర్రెలు కోళ్ల కోసం నగదు రూపంలో రెండు లక్షలు సాల్వెన్సీ లేనియెడల 3 లక్షలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి వారపు సంత బహిరంగ వేలం నిర్వహించబడుతుందని, ఇతర వివరాలకు పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలని తెలిపారు. ఈ వేలం పాట కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి లక్ష్మి, డివిజనల్ పంచాయతీ అధికారి జే.వి.శంకర్, ఎంపీడీవో ఎన్. రాధాకృష్ణ, సర్పంచ్ ఏ. వి.జయరాం,వేలం పాట దారులు పాల్గొననున్నారని తెలిపారు.

మొదటిపేజీతరువాయి....

# అయ్యా కలెక్టర్..పైసల్ ఇస్తేనే అక్కడ పని !



పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి రిజిస్టేషన్ కోసం రావాలంటే వేలాది రూపాయలు, లక్షలాది రూపాయలు అప్పులు తీసుకొనిముడుపులు చెల్లించాల్సి ఉంది. ఆస్తి రిజిస్టషన్ కోసం వచ్చే వారు రిజిస్టేషన్ ఫీజు,స్టాంపు డ్యూటీ ఫీజులువంటివి తప్పని సరిగా ప్రభుత్వానికి ఆస్తి విలువను బట్టి చెల్లించాల్సి ఉంది.. దీనికి తోడు సబ్ రిజిస్టర్,డాక్ మెంట్ రైటర్లు కు ప్రత్యేకంగా వారు అడిగినంత నగదు ఇవ్వకుంటే ఏదో ఒక కొర్రీ పెట్టీ ఫైళ్లు పెండింగ్ పెడుతున్నారని పలువులు అస్థి యజమానులు బహాటంగా విమర్శిస్తున్నారు. పాకాల సబ్ రిజిస్ట్రేర్ ఆఫీసు ముందు భాగంలోనే సుమారు 20 మంది డాక్యుమెంట్ రైటర్లు దళారులుగా అవతారం ఎత్తి రైటర్లుగా దర్శనమిస్తుంటారు. ఆ మండలాల ప్రజలను అక్రమ కాసుల కోసం పీడిస్తూ ...పాకాల సబ్ రిజిస్టేషన్ ఆఫీసు పరిధిలో పెనుమూరు, ఐరాల,పాకాల వంటి మండలాలు ఉన్నాయి. ఈమండలాలు నుంచి ప్రతి రోజు స్థిరాస్తులు ,ప్లాట్లు రిజిస్టేషన్ నిమ్మితం తరలిరావడం జరుగుతుంది. ఎందుకు అంత డబ్బులు మీకు ఇవ్వాలని ఆస్తి విక్రియదార్లు ఎవరైనా ప్రశ్నిస్తే మేము మా జిల్లా అధికారులకు ప్రతి నెల మామూళ్లు ఇస్తున్నామని, మీరు ఎవరికి ఏమి ఫిర్యాదులు చేసిన ,పత్రికల్లో కథనాలు రాయించిన మాగురించి పాటించుకొనే నాథుడేలేదని సబ్ రిజిస్ట్రార్ , డాక్యుమెంట్ రైటర్లు ధీమా వ్యక్తం చేస్తున్నారని ఆస్తి విక్రియదార్లు ఆరోపిస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ ప్రతి రోజు ఆస్తి విలువ ను బట్టి 10ు 50 వేలు రూపాయలు వరకు మమూళ్ళు వసూళ్ళు చేస్తున్నట్లు సమాచారం. గతంలోనే సబ్ రిజిస్టర్ డాక్యుమెంట్ రైటర్ల మధ్య వార్ పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మామూళ్ళు వాటాలు పంచుకోవడంలో సబ్ రిజిస్టర్, డాక్యుమెంట్ రైటర్ల మధ్య వివాదం జరిగినట్లు తెలిసింది. ఈవివాదంకు పలువురు డాక్యుమెంట్ రైటర్లు జిల్లా అధికారుల దృష్టికి తీసికెళ్లి నట్లు ఆరోపణలు ఉన్నాయి. పాకాల సబ్ రిజిస్టర్ ఆఫీసులో ఉన్న సబ్ రిజిస్ట్రార్ , డాక్యుమెంట్ రైటర్లు సైతం అస్థి యజమానులు నుంచి అక్రమంగా వసూళ్ళు చేసిన అక్రమ సంపాదనతో బెంగళూర ు,తిరుపతి,చిత్తూరు,వంటి ప్రాంతాలలో కోట్లు విలువచేసే అక్రమ ఆస్థులు బినామీ పేర్లతో ఉన్నట్లు తెలుస్తోంది. కొందరు ఆస్తిని రిజిస్టేషన్ చేయాలని సబ్ రిజిస్టర్ ఆఫీసుకు వెళ్ళితే దళార్లు అడిగినంత మామూళ్లు ఇవ్వకపోవడం చేత ఎదో ఒక కొర్రీ పెట్టి ఫైళ్ళు పెండింగ్ లో పెట్టి నెలలు తరబడిన ఆఫీసు చుట్టూ చెప్పులు తిరిగేలా తిరిగిన పట్టించు కొనే నాథుడే కరువైయారని తమ గోడు ఎవ్వరికీ చెప్పుకోవాలని కొందరు దిక్కు తోచని పరిస్థితుల్లో పడినట్లు తెలిసింది. ఈ సమస్యను ఎవరికైనా చెప్పితే రిజిస్ట్రేషన్ చేయకుండా ఆపేస్తారని భయాందోళన చెంది పలువురు ముందుకు రాలేక పోతున్నారనీ తెలిసింది. పైసలు ఇస్తే మైనర్లకు వివాహం మైనర్లకు వివాహం చేయడం చట్ట విరుద్ధం అయితే ఇక్కడి మన సబ్ రిజిస్టర్ కు అడిగినంత మామూళ్ల ఇస్తే మైనర్ ప్రేమ వివాహాలను నకిలీ సర్టిఫికెట్‌లతో మేజర్‌గా సృష్టించి వివాహాలకు రిజిస్టేషన్ చేస్తున్నట్లు పేర్లు చెప్పటానికి ఇష్టపడని కొందరు డాక్యుమెంట్ రైటర్లు ఆరోపిస్తున్నారు. తమ స్థిరాస్థులు మరొకరి పేరుతో రిజిస్టేషన్ చేయాలంటే పాకాల సబ్ రిజిస్ట్రార్ సబ్ రిజిస్ట్రార్ ,డా క్ మెంట్ రైటర్లు భారీగా మమూళ్ళు డిమాండ్ చెడుతున్నార ని వచ్చిన సమాచారం మేరకు 2024 ఫిబ్రవరి 21 వతేది బుధవారం నేటి దినపత్రిక సూర్య జాతీయ తెలుగు దినపత్రిక లో "కాసులిస్తే కానేదేముంది" అనే శీర్షిక వెలువడింది. ఈశీర్షికను సబ్ రిజిస్ట్రార్, స్పందిస్తూ డాక్యుమెంట్ రైటర్లు దళారులుగా వ్యవహరించడం వాస్తవం అని అంగీకరించారు.ఆయితే మేము ప్రతి నెల మాపై అధికార్లుకు మామూళ్లు సమర్పిస్తున్నామని కాబట్టి మీరు పత్రికల్లో ఏమి రాసుకొంటారో రాసుకోండి ఎన్ని ఫిర్యాదులు అయిన చేసుకోండి మాకు ఎలాంటి భయం లేదని మేజర్ న్యూస్‌తో ధీమా వ్యక్తం చేసినారు. అదేవిదంగా 2024 జనవరి నెలలో ఐరాల మండల పరిధిలోని పి.కట్టకిందపల్లి గ్రామానికి చెందిన ఒక రైతు తన పేరుతో ఉన్నస్థిరాస్థిని మరొకరి పేరుతో రిజిస్టేషన్ చేయాలని వస్తే సబ్ రిజిస్ట్రార్ కు అడిగినంత మామూళ్లు ఇవ్వలేదని ఇరువర్గాల మధ్య వాగ్వివాదం జరగడం సోచనీయం. కావున తిరుపతి జిల్లాకలెక్టర్ అయిన స్పందించి పాకాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో స్థిరాస్థులు రిజిస్టేషన్ కోసం వచ్చే అస్థి విక్రియదార్లును ఆర్థికంగా వేధిస్తున్న సబ్ రిజిస్టర్, డాక్యు మెంట్ రైటర్లు, దళారులు వ్యవస్థకు కళ్ళెం వేసి తమకు న్యాయం చేయాలని పలువురు ఆస్థి విక్రియదార్లు కోరుతున్నారు.

మొదటిపేజీతరువాయి....

## వేరు-కు(ళ్ళు)ల్లుతోంది



.పురుగు మందుల దుకాణాలను ఆశ్రయిస్తూ వారి సలహాల మేరకు పలు రసాయనాలు మొదళ్లకు పోసిన..పిచికారి చేసిన పంటను కాపాడుకోలేక పోతున్నారు.సీజన్ మొదలు పంట సాగుకు రైతులను సిద్ధం చేయాల్సిన ఉద్యాన శాఖ బాధ్యతను విస్మరించింది.రైతులకు అవగాహన కల్పించుటలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది.గ్రామాల వారీగా రైతులకు అవగాహన కల్పించాలన్న ప్రభుత్వ ఆదేశాల్ని పట్టించుకోలేదు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించలేదు.పొలాల బాట పట్టి పంటలు ఎండి పోవడానికి గల కారణాలు ఏంటన్నది తెలుసుకోలేదు.దీంతో టమోటా రైతులు భారీగా నష్టపోతున్నారు. లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి అపార నష్టాన్ని నెత్తికెత్తుకుంటున్నారు.ఉద్యాన శాఖ అధికారి నిర్లక్ష్యం టమోటా రైతులు అప్పులు పాలు అవ్వాల్సిన దుస్థితి నెలకొంటుంది.ప్రతి ఏటా టమోటా పంట రైతులు సాగు చేస్తారు.అయితే ఉద్యాన శాఖ అధికారి కిందిస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి గ్రామస్థాయిలో రైతులను చైతన్యం చేయుటలో తీవ్రంగా విఫలమయ్యారు.దీంతో రైతులు పంటలు కోల్పోవాల్సిన దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉద్యాన శాఖ అధికారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులను అప్రమత్తం చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలు ఉద్యాన శాఖ అధికారికి చెవికెక్కలేదు.దీంతో ఉద్యాన శాఖ అధికారి,సిబ్బంది నిర్లక్ష్య జాడ్యం అన్నదాతలను కోలుకోలేని దెబ్బ తీస్తోంది. వాతావరణంలో మార్పులు పంటలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. మంచు కాలంలో ఆకు ముడత రైతుల్ని తీవ్ర ఇబ్బందులు పెడుతోంది. దీన్ని ఎదుర్కొంటే.. వేరుకుళ్ళు తెగుళ్ల పంటను ధ్వంసం చేస్తోంది. వి కోట,పలమనేరు, బైరెడ్డిపల్లి తదితర మండలాల్లో సుమారు 100 హెక్టర్లకు పైగా వీల్టు తెగుళ్ళ విధ్వంసం సృష్టిస్తోంది.ఆరుగాలం శ్రమ ఆవిరవ్వాల్సిన దుస్థితి దాపరించిందని రైతులు వాపోతున్నారు.ప్రధానంగా వేరు కుళ్ళు తెగుళ్లను సమర్థవంతంగా అరికట్టాలంటే పంట సాగుకు భూమిని సిద్ధం చేసే క్రమంలో భూసార పరీక్షలు జరపాలి.లోపాలని గుర్తించాలి.జీవరసాయన మందులైన సూడోమోను ఫ్లోరోసిన్స్, ట్రైకో టెరిమవెరిడి లను మగ్గిన పేడ,వేప పిండిలలో కలిపి భూమిపై చెల్లి కలియదున్నాలి.పొలాన్ని బాగా ఎండబెట్టాలి.అప్పుడు ఆ తెగుళ్లను నాశనం అవుతాయి.అయితే దీనిపై వ్యవసాయ,ఉద్యాన శాఖ అధికారులు ఎటువంటి భూసార పరీక్షలు జరిపిన పాపాలు పోలేదు.కనీసం అవగాహన కల్పించలేదు.అధికారులకు అలక్ష్యం రైతులకు గుదిబండగా మారింది. టమోటా పంటను కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి టమోటా రైతులని ఆదుకొని తగిన సలహాలు, సూచనలు అందించడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉద్యాన శాఖ అధికారి, రైతు భరోసా సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# దోభీ ఖానా స్థలాన్ని పరిరక్షించండి

### అధికారులకు రజక సంఘం అధ్యక్షులు శివయ్య విజ్ఞప్తి




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**

వేదాంతపురం గ్రామ లెక్క దాఖలాలలోని సర్వేనెంబర్ 214లో రజకుల దోభీ ఖానా కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని సంబంధిత అధికారులు స్పందించి ఆక్రమణకు గురి కాకుండా పరిరక్షించాలని రజక సంక్షేమ అభివృద్ధి సంఘం లీగల్ అడ్వైజర్ కె.సుబ్రమణ్యం, ఆ సంఘం అధ్యక్షుడు శివయ్య విజ్ఞప్తి చేశారు. ఆదివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2003 ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం ధోబి ఖానా నిర్వహణ కోసం 50 సెంట్లు స్థలాన్ని వేదాంతపురం గ్రామా లెక్క దాకల 214 లో కేటాయించారు. తదనంతరం దోళీ ఖానా నిర్మాణం కోసం 2007లో అప్పటి రూరల్ తహసిల్దార్ సురేంద్రబాబు ఈ స్థలాన్ని బీసీ వెల్ఫేర్ కార్యాలయానికి అప్పించిందని తెలిపారు. ఈమేరకు అప్పటి జిల్లా కలెక్టర్ దోభీ ఖానా నిర్మాణం కోసం లక్ష రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం కొందరు ఆ స్థలాన్ని కబ్జా చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వాపోయారు. ప్రశ్నించిన తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి దోభీ ఖానా స్థలాన్ని పరిరక్షించి రజకులకు న్యాయం చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రజక సంక్షేమ అభివృద్ధి సంఘం నేతలు చంద్రశేఖర్, కె.రమణమ్మ, మురళి పాల్గొన్నారు.

# రేపు టిటిడి విశ్రాంతి ఉద్యోగులకు ప్రొసీడింగ్స్ పంపిణీ

### ఉద్యోగుల చిరకాల కల నెరవేసిన ఎమ్మెల్యే భూమన కు కృతజ్ఞతలు : టిటిడి ఉద్యోగుల జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**టిటిడి విశ్రాంతి ఉద్యోగుల చిరకాల ఇంటి స్థలాల కల నెరవేరు సమయం ఆసన్నమైంది. తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తుల సేవే పరమావధిగా సేవలందించే ఉద్యో గులకు మేలు చేసే విధంగా టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి ఇళ్ల స్థలాల దశలవారీగా కేటాయింపు చేపడుతున్నారు.ఈ మేరకు మహతి కళాక్షేత్రంలో మంగళవారం ఉదయం 8 గంటలకు జరిగే కార్యక్ర మంలో వీరికి ఇంటి పట్టాల ప్రొసీడింగ్స్ పంపిణీ చేయనున్నట్లు టిటిడి ఉద్యోగుల జేఏసీ వ్యవస్థాపకులు ఆంజనేయులు తెలిపారు. ఇన్నేళ్లుగా టీటీడీలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి తమ చిరకాల కోరికగా ఇంటి స్థలం మంజూరును కోరుకున్నారని, ఆ కల సాకారం టీటీడీ చైర్మన్య భూమన కరుణాకర రెడ్డితో సాధ్యమైందన్నారు. టిటిడిలో పని చేస్తూ పదవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులకు, పెన్షనర్లకు వెంకటగిరి మార్గంలోని పల్లం గ్రామ పరిధిలో ఇళ్ల స్థలాలకు సంబంధించిన ప్రొసీ డింగ్స్ ఆర్డర్లను లబ్ధిదారులకు అందజేయనున్నట్లు తెలిపారు. టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి, జేఈఓ వీరబ్రహ్మం విశ్రాంత ఉద్యోగులకు అందా ల్సిన ఇళ్ల స్థలాలపై ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. ఈ సందర్భంగా టిటిడి ఉద్యోగుల చిరకాల ఇళ్ల స్థలాల పంపిణీకి ప్రత్యేక చొరవ తీసు కున్న చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కావున మీరు, మీ కుటుంబ సభ్యులుతో కలసి ఉదయం గం 8.00 లకు తప్పక హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# ఎస్వీయూలో....పనిచేయని ఉద్యోగులు

. ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాల అంటే ప్రపంచంలోనే ప్రత్యేకమైన స్థానం కలిగి ఉందని గత ఐదు సంవత్సరాలుగా సరైన అధ్యాపకులు లేక, అధ్యాపకులు సమయం పాలన పాటించక దాని ప్రతిష్ట కనుమరుగవుతుందని విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. వర్సిటీలోని వివిధ కళాశాల సముదాయాలలో, వసతి గృహాలలో సరైన శానిటేషన్, మురుగునీటి కాలువ విధానం పూర్తిగా అడుగంటు పోయిందని విద్యార్థి సంఘాల నేతలు ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న అధికారులు వివిధ విభాగాల పర్యవేక్షణ ద్వారా విధులకు హాజరు కాని సిబ్బందిపై పూర్తిస్థాయిలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటే తప్ప వర్సిటీని అభివృద్ధి పథంలో తీసుకునేందుకు సాధ్యం కాదని మేధావులు, పలువురు ఆచార్యులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సమయపాలన పాటించని అధికారులు అధ్యాపకులపై కొరడా జులుపిస్తారని ఆశిద్దాం. ఇటీవల కాలంలో సర్టిఫికెట్ కోసం వివిధ రకాలుగా వివిధ వర్గాలుగా విద్యార్థులను అనేక విధాలుగా ఇబ్బంది పెట్టి డబ్బులు తీసుకునేందుకు ప్రస్తుత విసి అక్రమాలకు అడ్డుకట్ట వేసి, ఆన్లైన్ కంప్యూటర్‌లో చలానా పద్ధతిని తీసుకురావడం పట్ల విద్యార్థులు విద్యార్థి సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సావిత్రిబాయి పూలే విగ్రహం ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న బీజీ జేపీసీ ఫోరం నేతలు

## ఆంధ్రప్రదేశ్ బీసీ జేపీసీ ఫోరం నేతలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :**ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా విరాజల్లుతు విశ్వవిద్యాలయాలు కొలువై విద్యా క్షేత్రంగా ఏడు విశ్వవిద్యాలయాలతో దేశంలోనే రెండోవ మహిళా విశ్వవిద్యాలయం కలిగిన తిరుపతి నగరంలో చదువుల తల్లి, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిని సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని తిరుపతిలో ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ జేపీసీ ఫోరం నేతలు డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఎస్వియూ ప్రధాన ద్వారం వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి బీసీ చైతన్య వేదిక కన్వీనర్ టి గోపాల్, జాతీయ బీసీ జేపీసీ అధ్యక్షులు డాక్టర్ ఉప్పర నాగేశ్వరరావు, ఏపీ బీసీ ఫోరం కన్వీనర్ బడి సుధా యాదవ్ నేతలు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ చైతన్య వేదిక కన్వీనర్ టి గోపాల్ మాట్లాడుతూ నేడు భారతదేశంలో 40 కోట్ల మంది మహిళలు ఉన్నత చదువులు చదువుకొని వారి కుటుంబం సమాజ శ్రేయస్సుకు నిరంతరం కృషి చేస్తున్న మహిళలకు మహిళా విద్యకు శ్రీకారం చుట్టిన భారత దేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే కారణమని అని గుర్తు చేశారు. జాతీయ బీసీ జేఏసీ అధ్యక్షులు డాక్టర్ ఉప్పర నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో 60 శాతం ఉన్న బీసీలను సాంప్రదాయ రాజకీయ పార్టీలన్నీ కేవలం ఓటు బ్యాంకు గానే ఉపయోగించుకుంటున్నాయని, రాజ్యాధికారంలో జనాభా అనుసరించి భాగస్వామ్యం ఇవ్వటం లేదని వాపోయారు. ఆంధ్రప్రదేశ్ బీసీ ఫోరం కన్వీనర్ బడి సుధా యాదవ్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలన్నీ యువతరాన్ని ప్రోత్సహించాలన్నారు. అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన బీసీ నాయకులకు రాబోయే ఎన్నికల్లో జనాభా అనుగుణంగా అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలు మా పార్టీకి వెన్నెముక అని చెప్పుకుంటూ 60 శాతం జనాభా గల బీసీలకు అసెంబ్లీలో కనీసం 60 సీట్లు కూడా లేకుండా మొండిచేసుకున్నారని విచారణ వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీసీలకు పెద్దపీట వేస్తామని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని తిరుపతి నగరంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉత్తరాది విజయకుమార్, బీసీ విద్యార్థి జేఏసీ, బిసి ఉద్యోగ సంఘ నాయకులు బడి ప్రసన్న యాదవ్, ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఆఫీసర్స్ సంఘం గౌరవ అధ్యక్షులు పెద్దపాలెం పాపయ్య నాయుడు, సుబ్రహ్మణ్యం, డాక్టర్ నిడదాల రవణప్ప, కామరాజు, దేశయ్య పాల్గొన్నారు.

## నేటి నుంచిన వారపు సంతలో
# అభిషేక పండుగలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :**కార్వేటి నగరం బీసీ కాలనీ వద్ద వెలిసిన బేతేలు షారోన్ చర్చి పాస్టర్ ఆశీర్వాదం ఆధ్వర్యంలో నేటి నుంచి మూడు రోజులు పాటు, వారపు సంత ఆవరణంలో అభిషేక పండుగలు నిర్వహించడం జరుగుతుందని విశ్వాసకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు పాస్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభిషేక పండుగలకు నంద్యాల యెహోవా యీరే ఆలయ వ్యవస్థాపకులు నేగల జాషువా, చెన్నై చెందిన థామస్ చాకో, మోసెస్ బాలన్, బాబు తదితల హాజరవుతారని, ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు అభిషేక పండుగలు నిర్వహించడం జరుగుతుంది, విశ్వాసకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

## రాజరాజేశ్వరి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :**కార్వేటినగరం మేజర్ పంచాయతీ రాజాబంధువుల వీధుల వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా పురస్కరించుకొన్కిరించు ఆదివారం ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో దాదాపు వెయ్యి మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు ఉభయ దాతలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం
# నిత్యాన్నదానం పథకంనకు విరాళం



విరాళాన్ని అందచేస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదానంనకు మన్యం మామిడిపల్లి వాస్తవ్యులు ఎం పద్మ లత, విజయకుమార్ 100020, శ్రీకాళహస్తి తొట్టంబేడు వాస్తవ్యులు హెచ్ శ్రీనివాసరావు హెచ్ ప్రమీల కుటుంబ సభ్యులు నిత్యాన్నదానం 100020, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానానికి అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురి దాతలకి ధర్మకర్తల మండలి అధ్యక్షులు స్వామి–అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసి వారి కుటుంబ సభ్యులందరూ తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వర యొక్క చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు ఆలయ అర్చకులచే వేదమంత్రాలతో ఆశీర్వాదం ఇప్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు ఏపీఆర్ఓ శ్రీనాథ్ పట్టణ ప్రముఖులు వెంకటేష్, బాల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శి ంచుకున్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో మధ్య ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ , సుప్రీంకోర్టు న్యా యమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గోవాయ్, హైకోర్టు న్యాయమూర్తి నరేంద్ర , మాజీ చీఫ్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, క్రికెటర్ నవదీప్ సైని లు వేర్వేరుగా శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## రాష్ట్రాన్నిఅభివృద్ధి చేయడం
# జగనన్నకే సాధ్యం ఎమ్మెల్సీ భరత్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతు న్నాయని అది ఒక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ అన్నారు ఆదివారం ఆయన శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీలో నూతన సచివాలయం, బీటీ రోడ్డు రైతుభరోసా కేంద్రం, సీసీ రోడ్లు, విలేజ్ క్లినిక్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వానికి ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తేడాను జనం గమనించాలన్నారు. గతంలో ప్రభుత్వ నిధులను కేవలం కమిషన్‌లు దండుకునేందుకు మాత్రమే వినియోగిస్తే ప్రస్తుతం జగనన్న ప్రభుత్వం పారదర్శకంగా పథకాలను అభివృద్ధిని ప్రజల ముంగిట చేర్చారన్నారు. అనంతరం ఆయన ఐదు గ్రామాల్లో జండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ సతీమణి దుర్గా పద్మిని ఠాకూర్, జడ్పిటిసి శ్రీనివాసులు ఎంపీపీ వసుంధర కోదండరెడ్డి వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండ పాణి, ఎంపీటీసీ ఆర్ముగం సర్పంచులు, ఎంపీటీసీ లు, పార్టీ నాయకులూ, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ భరత్

## చంద్రగిరిలో చెవిరెడ్డి కుటుంబ పాలనను
# సాగనంపాల్సిన అవసరం అందరిపై ఉంది : పులివర్తి నాని



పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానిస్తన్న పులివర్తి నాని

**తిరుచానూరు, మేజర్‌న్యూస్ :** యోగిమల్లవరంలో అబివృద్ధి కరువైందని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం నేర్పిస్తారు అని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి రూరల్ మండలం, యో గి మల్లవరంలో చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. పులివర్తి నానికి ఉమ్మడి టి.డి.పి జనసేన నాయకులు గజమాలతో సత్కరించగా మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని టిడిపి మినీ మేనిఫెస్టోని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అన్యాయాలు, నియంతృత్వ పోకడలతో పార్టీని వీడి టీడీపీలో చేరుతున్న పెరుమాళ్, ఎంపిటిసి మహేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానికంగా ఉన్న డ్రైనేజీ, ఇంటి స్థలాలు, నిరుద్యోగ సమ స్యలు పరిష్కారానికి కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. తుమ్మలగుంటలో పేద ప్రజల కోసం పోరాటం చేస్తున్న నా స తీమణి పై దాడికి పాల్పడ్డారు అని ఆవేదన వ్యక్తం చేశారు. సాక్ష్యాధారా ల తో మీడియా సమావేశం ఏర్పాటు చేస్తే అలాంటి ఘటన జరగలేదని ఎం.ఆర్ పల్లి సిఐ చెప్పడం శోచనీయం అని అన్నారు. ఎమ్మెల్యే ఒత్తిడి మేరకు ఆ ప్రక టన చేసి ఉంటారు అని అ ఘటనను వారి విజ్ఞత కు వదిలేస్తున్నా అని అన్నా రు. అలాగే బిజెపి తో గల పొత్తు గురించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసమే టీడీపీ, జనసేన ఎన్డీయేలో చేరడం జరిగింది అని స్పష్టం చేశారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవాలంటే బిజెపితో పొత్తు అవసరం ఉ ంటుంది అని బిజెపికి మద్దతు తెలుపుతూ రాష్ట్రానికి రా వాల్సిన పరిశ్రమలు, బడ్జెట్, పోలవరం ప్రాజెక్టు నిధులు కోసం చంద్రబాబు పోరాటం చేస్తారు అని వివరిం చా రు. ఈ కార్యక్రమంలో టీడీపీ తిరుపతి రూరల్ మం డలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, జనసేన తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు వెంకట్ రాయల్, చంద్రగిరి నియో జకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మునిరత్నం రెడ్డి తిరుపతి రూరల్ మండలం బిసి సెల్ అధ్యక్షులు మునికృష్ణారెడ్డి తిరుచానూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, తెలుగు యువత హరే రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి
# కుమార్తెను సన్మానించిన కొల్లగుంట గ్రామస్తులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం మండలం కొల్లాగుంట గ్రామానికి చెందిన సర్పంచ్ దివ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి కుమార్తె గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పరిశీలకులుగా ఎంపిక కావడంతో ఆమెను ఆ గ్రామానికి చెందిన ప్రజాప్రతి నిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ గెలుపు తమ వంతు కృషి చేస్తామన్నారు మండల కో ఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి ఎంపీటీసీ సభ్యులు. శ్రీనువాసులు, వైఎస్ఆర్సిపి నాయకులు మునిక్రిష్ణ నంద, బాబ్జి, రూపనాథన్, గోవిందరాజులు, లవకుమార్, మూర్తి, అయ్యప్ప, చిన్నబ్బ, దేశయ్య, సాము, యేసు, జాన్ తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న దృశ్యం

# రెండు ఎకరాల స్థలంలో వన్నెకుల కమ్యూనిటీ భవనం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్ :**తిరుపతి బెంగళూరు బైపాస్ రోడ్డు సమీపంలోని స్థానిక చెర్లోపల్లి గ్రామం పరిసర ప్రాంతంలో రెండెకరాల ప్రభుత్వ స్థలంలో వన్యకుల క్షత్రియుల కమ్యూనిటీ భవన నిర్మాణానికి చిత్తూరు నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ ఎం సి విజయానంద రెడ్డి ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గంలో అత్యధిక శాతం ఉన్న వన్నెకుల క్షత్రియులను గతం లోని పాలకులు, ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయి. ఈ క్రమంలో వైకాపా ప్రభుత్వం వర్ణికుల క్షత్రియుల చిరకాల వాంఛ అయినా కమ్యూనిటీ భవన నిర్మాణానికి రెండెకరాల భూమిని కేటాయించడంతోపాటు భవన నిర్మాణానికి పూర్తి ఆర్థిక సాయం అందిస్తానని, ప్రారంభ దశకు 20 లక్షల రూపాయలను వన్నె కుల క్షత్రియుల సంఘం జిల్లా అధ్యక్షులు కాశీ నాయకర్ కు అందించారు. ఈ సందర్భంగా కొన్ని కుల క్షత్రియుల సంఘం కాశీ నాయకర్, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం తమకు వన్నెకుల క్షత్రియుల కమ్యూనిటీ హాలుకు రెండు ఎకరాల భూమిని కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంతోష్ కుమార్, శశి కుమార్ సంఘ నాయకులు విజయకుమార్, తిరుమల బేకరీ యజమాని కన్నన్ తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న దృశ్యం



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పణ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవసానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం శ్రీశైలంతరఫున శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారికి కల్యాణోత్సవం నకు పట్టు వస్త్రాలు సమర్పించారు, చిత్తూరు జిల్లా కాణిపాక వరసిద్ధ వినాయక స్వా



మి దేవస్థానం అధికారులు ఆదివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు, ఈ కార్యక్రమంలో శ్రీశైలం కాణిపాకం దేవస్థానం అధికారులు, పాలక మండలి సభ్యులు, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు పాలకమండలి సభ్యులు, వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న తిరుపతి మాజీ కాంగ్రెస్ ఎంపి చింతా మోహన్



**తిరుమల, మేజర్ న్యూస్:**శ్రీవారి దర్శనం అనంతరం ఆలయం వెలుపల చింత మోహన్ మా ట్లాదుతూ తిరుపతి రాజధాని మహా నగరంగా అయి తీరు తుంది. రాబోయే జూలై ఆగస్టు నెలలో రాజధానిగా పునాదులు వేయించే బా ధ్యత తీసుకుంటున్న.రాయలసీమ ప్రజల కష్టాలు తీరాల ంటే తిరుపతి రాజధాని నగరం కావాలి.70 ఏళ్ల క్రితం ఎం. జీ రంగ కి వచ్చిన ఆలోచన నేను వ్యక్తిగతంగా తిరుప తి రాజధా నిగా చేయాలని ప్రయత్నిస్తున్న అని మాజీ ఎంపి చింతా మోహన్ మాట్లాడారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన టీటీడీ ఈవో ధర్మారెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తీశ్వర స్వా మి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కళ్యాణోత్సవం సందర్భంగా ఆదివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లకు తిరుమల తిరుపతి దేవస్థానం కారు నిర్వహణ అధికారి ధ ర్మారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు, ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కార్యనిర్వహణ అధికారి కెవి నాగేశ్వరరావు పాలకమండలి సభ్యులు వేద పండితులు అర్చకులు దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.



# శంకర్ యాదవ్ కు... కాంగ్రెస్ అధిష్టానం నుంచి పిలుపు

**- తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలవాలని పెద్దల ఆదేశాలు**
**- శంకర్ యాదవ్ సేన, మిత్ర బృందం శ్రేయోభిలాషులతో చర్చలు నిర్వహించి ఆచితూచి అడుగులు వేసేందుకు శంకర్ యాదవ్ పావులు కదుపుతున్నట్లు సమాచారం**
**- త్వరలో ఆయన ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారో వేచి చూద్దాం**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతికి చెందిన బీసీ యువనేత శంకర్ యాదవ్ సేన అధ్యక్షులు శంకర్ యా దవ్ పార్టీలకతీతంగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకు న్నాడు. చిన్న వయసులోనే బీసీల కు రాజ్యాధికారం సాధి ంచే దిశగా అడుగులు వేస్తున్నాడు. ఇందు కోసం గ్రామ వార్డు స్థాయి నుంచి జాతీయ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ స్థాయిల్లో సామాన్య పేద ప్రజల అభ్యున్నతికి శంకర్ యాదవ్ నిరంతర కృషి చేస్తున్నాడు. ప్రధానంగా బీసీలు ఎప్పటికైనా రాజ్యాధికారాన్ని సాధించుకోవాలనే తపనతో నిరంతర బీసీ సభలు సమావేశాలకు హాజరై తన బాధను చెప్పుకుంటున్నాడు. ప్రధానంగా తన యాదవ వర్గానికి చెందిన ప్రజలు పడుతున్న బాధలను ఆ కులానికి చెందిన పెద్దలకు చెప్పుకుంటూ ముందుకెళుతున్నాడు. అయితే ఆ పెద్దల్లో సరైన చలనం లేకపోవడంతో ఆయన ఓ అడుగు ముందుకు వేశాడు. మొదటగా తిరుపతి ని యోజకవర్గం 50 వార్డుల్లో తన సత్తా ఏమిటో చూపిస్తూ వస్తున్నాడు. మరోపక్క అనాధ శవాల కు కర్మ క్రియలు చేస్తూ సామాన్య పేదలకు ఓ అన్నగా తమ్ముడుగా నగర ప్రజలు యువత మన్నలను పొందుతున్నాడు. మరోపక్క తన యాదవ కులానికి భవిష్యత్తులో వారికి న్యాయం చేసి వారిని సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదిగేం దుకు శంకర్ యాదవ్ సైనికులా పనిచేస్తున్నాడు. ఈ నేప థ్యంలో తిరుపతి చంద్రగిరి నగరి శ్రీకాళహస్తి నాలుగుని యోజకవర్గం తనకంటూ గుర్తింపు ఉండడంతో మొదటగా శంకర్ యాదవ్ కష్టాన్ని టిడిపి అధిష్టానం గుర్తించి పా ర్టీలో నగర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు. ఆనా టి నుండి నేటి వరకు గత 15 ఏళ్లు పార్టీ అధిష్టాన ఆదే శాల మేరకు గ్రామ వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తు న్నాడు. ఈ నేపథ్య ంలో శంకర్ యాదవ్ కు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుంచి పిలుపు వచ్చింది. తిరుపతి నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలవాలని పార్టీ పెద్దల నుంచి ఆదేశాలు అందినట్లు సమాచారం. దీనిపై శంకర్ యా దవ్ మిత్రబృందం శ్రేయోభిలాషులు శంకర్ యాదవ్ సేనతో చర్చలు నిర్వహించి ఆచితూచి అడుగులు వేసేందుకు శంకర్ యాదవ్ పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే శంకర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్తారా.. ? లేకుంటే టిడిపి పార్టీలోనే కొనసాగుతారా...? అనేది త్వరలో తేలనుంది.

## నేడు శభాపతి కళ్యాణం



శ్రీకాళహస్తి మేజర్ న్యూస్.
శ్రీకాళహస్తీశ్వరుని ఆలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి శభాపతి కళ్యాణం నిర్వహించనున్నారు. సభా పతిగా పిలిచే నటరాజ స్వామికి శివ కామి సుందరితో కళ్యాణం నిర్వహి స్తారు. ఆలయం లోని పదహారు కాళ్ళ మండపం లో వీరి వివాహం జరిపిస్తారు.సభా పతి వివాహం జరిగే రాత్రి ని ఆనంద రాత్రిగా పిలుస్తారు.



శివపార్వతుల ఊరేగింపు దృశ్యం

### కుప్పం నియోజకవర్గాన్ని
# అన్ని రకాలుగా అభివృద్ధి చేసాము



.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలలో కుప్పం నియోజకవర్గంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అములు చేయడం జరిగిందన్నారు..కుప్పం నుమున్సిపాలిటీగా చేసిన ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిద క్కుతుందన్నారు.కుప్పం ను రెవెన్యూ డివిజన్ గాను, పోలీస్ సబ్ డివిజన్ గా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2019 సంవత్సరంలో జగన్మోహన్ రెడ్డి ఏమైతే చెప్పాడో వాట న్నిటిని వందకు వంద శాతం ఈ ఐదు సంవత్సరాలలో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. కుప్పం మున్సిపాలిటీలో ప్రత్యేకంగా రూ. 60 కోట్లు నిధులు వెచ్చించి డ్రైనేజీ రోడ్లు నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. కుప్పనికి హంద్రీనీవా సుజల స్రవంతి జలాలు పలమనేరు, కుప్పం నియోజకవర్గాల కు త్రాగునీరు, సాగునీరు అందిస్తామని చెప్పిన మాట ప్రకారంగా ఇటీవలే కుప్పం ప్రాంతానికి హంద్రీనీవా జలాలను తీసుకోవడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా పలమనేరు కుప్పం నియోజక వర్గాలలో 110 చెరువులను నీటితో నింపడం జరుగుతుందని, ఇప్పటికే మూడు చెరువులను నీటితో నింపడం జరిగిందని తెలిపారు. మహిళా సంఘాలకు నాలుగు విడతల్లో వారి రుణాలను చెల్లించడం జరిగిందన్నారు. 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు లోపు ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు చేయూత పథకం ద్వారా ప్రతి సంవత్సరం రూ. 18750 చొప్పున 4 విడతల్లో 75 వేల రూపాయలు చెల్లించడం జరిగిందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చెప్పిందే చేసి చూపిస్తాడని, రాష్ట్రంలో దాదాపు 30 లక్షల పై గృహాలకు అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగిందని, అందులో 16 లక్షల వరకు గృహాలు నిర్మాణాలు కూడా పూర్తయినయని తెలిపారు. వైఎస్సార్ చేయూత నాలుగో విడత కు సంబంధించి 2281 మహిళా సంఘాలకు రూ. 4.27 కోట్లు నిధులు చెక్కును మహిళలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ రాధమ్మ, మున్సిపల్ కమిషనర్ మున్సిపల్, కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శివపార్వతుల కళ్యాణ వైభోగం చూతము రారండి...



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్.**
దక్షిణ కైలాసానికి శివపార్వతుల కళ్యాణ శోభ వచ్చింది. దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తిలో ఎటు చూసినా శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని వివాహ సందడే కనిపించింది. సోమవారం తెల్లవారుజామున జరగనున్న శివపార్వతుల కళ్యాణోత్సవానికి ఆదివారం రాత్రి నుంచే కళ్యాణ సంబరం మొదలైంది. శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శివపార్వతుల కళ్యాణోత్సవ కార్యక్రమం నిర్వహించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి కైకాల వారి పెళ్లి మండపాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. రంగవల్లులను తీర్చిదిద్దారు. మామిడి తోరణాలు, అరటి చెట్లు ఏర్పాటు చేశారు. నూతన వధూవరులు విడిది చేయడానికి బారి కేడ్లను ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర ఉత్సవ మూర్తులకు అలంకార మండపంలో టీటీడీ తరఫున అందజేసిన పట్టు వస్త్రాలను అలంకరించారు. వజ్ర వైఢూర్యాలు పొదిగిన బంగారు ఆభరణాలను అలంకరింపజేశారు. మంగళ వాయిద్యాలు మోగుతుండగా మేళ తాళాలతో శివపార్వతులు నూతన వధూవరులై కైకాల వారి పెండ్లి మండపం వద్దకు చేరుకున్నారు. శివపార్వతుల కళ్యాణ గడియల్లో వివాహం చేసుకునేందుకు నూతన వధూవరులు కళ్యాణ వేదిక వద్ద ఆసీనులై ఉన్నారు. శివపార్వతుల కళ్యాణోత్సవంలో బాల్యవివాహాలు జరగకుండా ఆలయ అధికారులు, పోలీసులు నిఘా ఏర్పాట్లు చేశారు. పట్టణంలోకి ప్రవేశించే అన్ని దారుల్లో చెక్పోస్టను ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, బోర్డు సభ్యులు, ఈఓ నాగేశ్వరావు, ప్రముఖులు, పాల్గొన్నారు.

# తుమ్మలగుంటలో ఎనిమిదో వింత!

**- 100 ఎకరాలు చెరువు ఆనవాళ్లు గల్లంతు**
**- ఎమ్మెల్యే ఆహ్లాదం కోసం రూ.100 కోట్ల తుడా నిధులు దుర్వినియోగం**
**- రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ ఫైర్**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ప్రపంచంలో 7 వింతలు ఉంటే తిరుపతి రూరల్ మండలం, తుమ్మలగుంటలో ఎనిమిదో వింత ఉందని రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ అన్నారు. ఆదివారం ఆయన తన అనుచరులతో కలిసి అన్యాక్రాంతమైన తుమ్మలగుంట చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తుమ్మలగుంటలో ఉన్న 100 ఎకరాలు చెరువును ఆనవాళ్లు లేకుండా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సొంత ఎస్టేట్ లా తీర్చిదిద్దుకున్నారని ఆరోపించారు. కోట్లు రూపాయల ప్రజాధనాన్ని (తుడా నిధులు) దుర్వినియోగం చేస్తూ ఆయన ఆహ్లాదం కోసం సుందరీకరణ చేసుకుంటున్నట్లు మండిపడ్డారు. ప్రాణాలు పణంగా పెట్టి పోరాడుతున్నా చెరువులో పనులు కొనసాగుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు రక్షణ కోసం పది రోజుల క్రితం ఆమరణ నిరహార దీక్ష చేపట్టితే , రెండు రోజుల తర్వాత ఆర్డీవో, ఎంపీడీవో, ఎంఆర్వో వచ్చి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి దీక్ష విరమింపజేశారని అన్నారు. అయినా కూడా






స్పందన లేక పోవడంతో వాస్తవాలు ప్రపంచానికి తెలియజేయడానికి మీడియాను తీసుకువచ్చానన్నారు. ఈ ప్రాంతానికి సామాన్యులు, పాత్రికేయులు రావాలన్నా భయపడాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పారు. చెరువు సుందరీకరణ పేరుతో వందల కోట్లు ఎలా దుర్వినియోగం చేస్తున్నారో చూడాలని కోరారు. భూగర్భ జలాలు అడుగంటి తాగునీటికి కూడా దిక్కులేని పరిస్థితుల్లో ఉంటే ఈ దుర్మార్గం ఏమిటని చెరువులు కనుమరుగైతే భవిష్యత్తు తరాలు పరిస్థితి ఏమిటి? అని ప్రశ్నించారు. ఇక్కడ జరుగుతున్న పనులు వెంటనే నిలిపివేయాలని, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలని కోరారు. బాధ్యుడైన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని, చెరువును చెరువుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. చెరువులో పెట్టిన వందల కోట్లతో ఎక్కడైనా చిన్న పరిశ్రమ స్థాపించి ఉంటే ఉద్యోగాలు లభించేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తానని హెచ్చరించారు.



## టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు ఎన్టీఆర్ రాజుకు పరామర్శ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు ఎన్టీఆర్ రాజును నందమూరి మోహన్ కృష్ణ పరామర్శించారు. ఈ మేరకు ఆదివారం నందమూరి మోహన్ కృష్ణ, వారి కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ రాజు నివాసానికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం ఎలా ఉంది అని యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం రాజకీయాల గురించి సుదీర్ఘంగా ముచ్చటించారు. ఇందులో ఎన్టీఆర్ రాజుకుటుంబ సభ్యులు ఉన్నారు.

## మంత్రులచే అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలో ఆదివారం మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నారాయణస్వామిలచే పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. వెదురుకుప్పం-కొత్తపల్లి మిట్టరోడ్డు నుండి వెదురుకుప్పం వరకు సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో తారు, సిమెంట్ రోడ్డు పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం చవట గుంట సహకార సంఘం చే నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీఎంను ప్రారంభించారు. అనంతరం పచ్చికాపలం నుండి బైక్ ర్యాలీని ప్రారంభించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి కృపా లక్ష్మి ని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మంత్రులకు ఘన స్వాగతం తెలిపారు. రోడ్డుపని ప్రారంభంలో స్థానిక ఎంపీటీసీ రాధిక పురంధర్ రెడ్డి మంత్రులకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో గంగాధర నెల్లూరు వైసీపీ సమన్వయకర్త కృపా లక్ష్మి, ఎంపీపీ నాగరాణి, డిసిసిబి చైర్మన్ రెడ్డమ్మ, డిసిసిబి చైర్మన్ మనోహర్ గౌడ్, జడ్పిటిసి చలం పాలెం



సుకుమార్, సింగిల్ విండో చైర్మన్ లోకనాథ్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బండి గోవర్ధన్ రెడ్డి, బట్టే సుబ్రమణ్యం, సింగిల్ విండో డైరెక్టర్ జిగిని ముని కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరునికి పట్టువస్త్రాలు సమర్పించిన టీటీడీ ఈవో

**తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ జ్ఞానప్రసూనాంబ, శ్రీ కాళహస్తీశ్వర స్వామివారి కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని టీటీడీ తరఫున ఈవో ఎవి ధర్మారెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయం వద్దకు చేరుకున్న టీటీడీ ఈవోకు శ్రీకాళహస్తి ఆలయ పాలక మండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఈవో నాగేశ్వర రావు, పాలకమండలి సభ్యులు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ధర్మారెడ్డికి తలపాగా చుట్టి పట్టువస్త్రాలు తలమీద ఉంచారు. అక్కడి నుంచి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్న ఈవో, ఇతర ముఖ్యులతో కలసి సోమస్కందమూర్తి, శ్రీ జ్ఞాన ప్రసూనాంబకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం శ్రీ వాయులింగేశ్వరుడు, శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, శ్రీ గురు దక్షిణామూర్తి దర్శనం చేసుకున్నారు. అర్చకులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు.





## అభివృద్ధి, సంక్షేమమే సీఎం జగనన్న లక్ష్యం

**సోమల, మేజర్‌న్యూస్:** అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని సోమల మార్కెట్ కమిటీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం మండలంలోని నెల్లిమంద సచివాలయంలో జగనన్న కాలనీలో పేదలకు ఇచ్చిన ఇంటికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పట్టాలను పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు.పార్టీలకు కులాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి మీకి ఇది చేశామని గర్వంగా చెబుతూ మీకి మంచి జరిగి ఉంటే ఓటు వేసి వైకాపాని అదరించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సయ్యద్ బాషా, వైకాపా సీనియర్ నేత వెంక టరమణ, వీఆర్వో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత... వాహనం స్వాధీనం

**- 1640 కిలోల బియ్యం సీజ్**

**సోమల, మేజర్‌న్యూస్:** అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న బోలెరో వాహనాన్ని పంచాయతీదారుల సమక్ష్యంలో సీజ్ చేసినట్లు ఎస్ఐ వెంకట నరసింహులు ఆదివారం తెలిపారు. ఆయన వివరాల మేరకు మండలంలోని కందూరు మేజర్ పంచాయతీ కేంద్రం సమీపంలోని ప్రభుత్వ అసుపత్రి సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా బోలెరో వాహనంలో 30 బస్తాలు(1640 కేజీల)బియ్యం స్వాదీనం చేసుకోని నిందుతులు మహమ్మద్ నయాజ్ బాషా, మున్వర్ బాషాలతో పాటు మరో 9 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## పట్టణ ప్రాంత ప్రజల ఆరోగ్యానికి నగర వణాలు ఎంతగానో తోడ్పడతాయి

**- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్. పట్టణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని దగ్గరగా ఉన్న



పార్కును ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పట్టణాలను గుర్తించి నగర వణాలను అభివృద్ధి చేయడం జరిగిందనీ రాష్ట్ర విద్యుత్,అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం తిరుపతి రోడ్డులో పెనుమూరు క్రాస్ వద్ద అటవీశాఖ ఏర్పాటు చేసిన నీవా నగరవణాన్ని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, ఎంపీ రెడ్డప్ప, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, డిఎఫ్ఓ చైతన్యకుమార్ రెడ్డి లతో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిత్తూరు పట్టణ ప్రాంత ప్రజలకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇచ్చేందుకు ఈ నగరవనం ఎంతగానో తోడ్పడుతుందని అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు వాకింగ్ ట్రాక్ తో పాటు ఇతర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ నగర వనాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అన్ని ఏర్పాట్లు ఇక్కడ చేయడం జరిగిందన్నారు. అడవి ప్రాంతాలు సమీపంలో ఉన్న పట్టణాలలో భారీ ఎత్తున చేపట్టడం జరిగిందనన్నారు.

## జీడి నెల్లూరును ఆదర్శంగా తీర్చిదిద్దుతా-థామస్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని జీడీ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ వి.ఎం థామస్ అన్నారు. ఆదివారం మండలంలోని చిన్న బొమ్మపల్లిలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ప్రజలు తనకు ఒక సారి అవకాశం కల్పించే నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. నియోజకవర్గ ఎంతో వెనుకబడి ఉందని, ప్రతి గ్రామానికి వెళ్లిన సమస్యలతో ప్రజలు వివరిస్తున్నారని వాటన్నిటిని పరిష్కరించే దిశగా తనకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. అనంతరం బైక్ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ గురు సాల కిషన్ చంద్, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, గుండయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబానికి లబ్ది చేకూర్చాం

**సోమల మేజర్‌న్యూస్:** అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పార్టీలకు,కులాలకతీతంగా సంక్షేమ పథకాలను లబ్దిని చేకూర్చాం అని వైఎస్సార్ సీపీ సీనియర్ నేత,మాజీ ఎంపీటీసీ రమణయ్య, వాటర్ షెడ్ వైస్ చైర్మన్ పీఎల్ఆర్ రాజారెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని లింగాపురం వీధిలో ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ప్రతి ఇంటికి అందజేసిన లబ్దిని వివరించే కరపత్రాలను అందజేసి వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశిర్వదిస్తూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.కార్యక్రమంలో గృహసారథులు ముభారక్, జుబేర్ పాల్గొన్నారు.



## బలిజ విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఆప్తా) ఆధ్వర్యంలో జిల్లాలోని పేద బలిజ విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ చేశారు. ఆదివారం సంస్కృతి జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సెలర్, ప్రొఫెసర్ భారతి, శ్రీపద్మావతి డిగ్రీ పిజి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ, ఎస్వీ అగ్రికల్చర్ హరిబాబు, బోత్ హాస్పిటల్ చైర్మన్, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, వ్యాపారవేత కొట్టే రాజగోపాల్, పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ సులోచనమ్మ, రష్ చైర్ పర్సన్ వంశీ ముఖ్య అతిథులుగా పాల్గొని 35 మంది బలిజ విద్యార్థులకు 5,60,000 రూపాయల స్కాలర్షిప్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళి కొణిదిన, శ్రీనివాసులు అరిగెల, మెండ్రి చిరంజీవి, తోట మధు, రెడ్డి బాబు, కిరణ్, పాల్గొన్నారు.





# టీడీపీతోనే బలిజలు అభివృద్ధి

**- చంద్రబాబుకు లక్ష మెజార్టీ లక్ష్యంగా ముందుండి సాధిస్తాం: బలిజలు**

**- కుప్పం రూరల్ బలిజ సంఘం అధ్యక్షులుగా డీలర్‌వి వెంకటేష్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం రూరల్ బలిజ సంఘం నూతన అధ్యక్షులుగా గరిగిచినేపల్లికి చెందిన డీలర్ వి.వెంకటేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిధిలోని కత్తిమానిపల్లిలో ఉన్న శ్రీనివాస కళ్యాణ మండపం నందు రూరల్ టీడీపీ బలిజ కులస్తుల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వచించారు. ఈ సందర్భంగా రూరల్ బలిజ నాయకులు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కాపు కార్పోరేషన్‌తో పాటు ఇతర సంక్షేమ పథకాల ద్వారా కాపు, బలిజలకు ఎంతో మంచి జరిగిందన్నారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక కాపు, బలిజ సామాజిక వర్గాలన్ని పూర్తిగా తొక్కి వేయబడ్డాయని అన్నారు. బలిజలకు అండగా టిడిపి ఉంటుందని చంద్రబాబు నాయుడుకి కుప్పం నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజారిటీలో బలిజలు కీలక పాత్ర పోషిస్తారన్నారు. బలిజల్లో 90% టిడిపి వైపే ఉండేట్టుగా కృషి చేస్తామని.. సాధిస్తామని బలిజ నాయకులు తెలియజేశారు.అలాగే బలిజలకు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, 5% రిజర్వేషన్ కల్పించి అన్ని రకాలుగా బలిజలకు వెన్నుదన్నుగా నిలవాలని వారు కోరారు. చంద్రబాబు నాయుడుని ఎన్నటికీ మర్చిపోమని ఆయన వెన్నంటే మేము అందరూ నడుస్తామని తీర్మానించారు. కుప్పం రూరల్ మండలం టిడిపి బలిజ సంఘం అధ్యక్షుడుగా గరిగచినేపల్లికి చెందిన డీలర్ వెంకటేష్ ను, ఉపాధ్యక్షులుగా అడవి బూదుగురు కృష్ణమూర్తి, కంగుంది నాగభూషణంని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, డాక్టర్ సురేష్ బాబు, గోపీనాథ్, సత్యేంద్ర శేఖర్, ఆర్.ఆర్ రవి, మంజునాథ్, ప్రేమ్ కుమార్, బెండన కుప్పం వెంకటరమణ బాబు, త్రిలోక్ బార్య భారతి, అనసూయమ్మ, సుగుణమ్మ, ఆర్.ఎస్.మణి, విజ య్ కుమార్, ఎక్స్ ఎంపిటిసి కుంజేగానూరు వెంకటేష్, మిట్టపల్లి చలపతి, కొత్తఇండ్లు రాధాకృష్ణ, కంగుంది మంజునాథ్, రాజేంద్ర, బలిజ నాయకులు పాల్గొన్నారు.

## కమ్మ కొత్తూరు పంచాయతీలో ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ ప్రచారం

**- పార్టీ మహిళా నాయకురాలు బొజ్జల రిషిత రెడ్డి**

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి రూరల్ మండలం కమ్మా కొత్తూరు, గ్రామంలో పచ్చ శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో రీతిలో అత్యంత ఘనంగా ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమం నిర్వహించారు. భారీ క్రేన్ సహాయంతో గజ మాల వేసి స్వాగతం గ్రామస్తులు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొజ్జల గోపాల కృష్ణారెడ్డి కూతురు పద్మ పాల్గొని ఇంటింటికి తిరిగి మా తమ్ముడు బొజ్జల సుధీర్ రెడ్డికి ఒకసారి అవకాశం ఇచ్చి మళ్లీ మీరు గోపాల్ అన్న పాలన తీసుకురావాలని ఇంటింటికి తిరిగి ఓటర్లు అభ్యర్థించారు. శ్రీకాళహస్తి మండలం పెనుబాక, కమ్మ కొత్తూరు గ్రామాల నందు ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి పెనుబాక, కమ్మ



కొత్తూరు గ్రామాల ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, బూత్ ఇంచీర్జ్, బాబు నాయుడు,రమేష్ నాయుడు, బలరాం నాయుడు, చిరంజీవి, దుర్గ, అశోక్, జయ, హరిరామ్, గురవయ్య, గురవయ్య, వాసు, శేఖర్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో నమ్మకం, ఆత్మవిశ్వాసం నింపుటకే కేంద్ర బలగాల కవాతు

**- సిఐ చంద్రశేఖర్**

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుటకు, ప్రజల్లో నమ్మకం, ఆత్మవిశ్వాసం నింపుటకు కేంద్ర బలగాల కవాతు నిర్వహించినట్లు పలమనేరు సిఐ చంద్రశేఖర్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు కేంద్ర బలగాలు వచ్చాయన్నారు. ప్రజల్లో ఎన్నికల నిర్వహణ పట్ల నమ్మకం, ఆత్మవిశ్వాసం నింపుటకే ఈ కవాతు ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించే విచ్చినకర శక్తులకు ముందస్తు హెచ్చరిక జారీ చేయుటకు ఈ కవాతును నిర్వహిస్తున్నట్లు సిఐ చంద్రశేఖర్ తెలిపారు. ఎన్నికలను ప్రశాంత యుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసువారిదేనన్నారు. ప్రజలందరూ వారి ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సమస్యాత్మక పట్టణ, గ్రామాలల్లో కవాతు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పలమనేరు సిఐ చంద్రశేఖర్, ఎస్సై సహదేవి, కేంద్ర బలగాల కమాండర్ డి.ఎస్.పి వివేక్, పలువురు ఎస్.ఐ.లు, ఆర్.ఎస్.ఐ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## తిరుమల యాత్రికుల వసతి సముదాయం-2 వద్ద చిన్నారి మిస్సింగ్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్టం గద్వాల్ చెందిన 3 సంవత్సరాల బాలుడు అభినయ్‌ని కిడ్నాప్ చేసిన గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెల్లినట్లు పోలీసులుకు ఫిర్యాదు చేసిన తల్లితండ్రులు. సిసి పుటేజి ఆధారంగా బాలుడి ఆచూకి కోసం 3 బృందాలుగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు. తిరుమల, తిరుపతి రైల్వే స్టేషన్లో బస్టాండ్‌లో పోలీసులు వెతుకుతున్నారు.

## దక్షిణ కైలాసం ముక్తిదామం శ్మశాన వాటిక ప్రారంభం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తి పట్టణం పుణ్యక్షేత్రం నకు హిందు శ్మశాన వాటిక లేదు, శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు, శ్రీకాళహస్తి నియోజక వర్గం అభివృద్ధి మహార్దశలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా చనిపోయిన వారు ప్రశాంతంగా స్వర్గానికి పోవడానికి, దహన సంస్కారాల కోసం కైలాస ముక్తి ధామం భవనం సోమవారం శ్రీకాళహస్తి పట్టణ ప్రజలకు అందుబాటులకు తేనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు పార్టీలు, రాజకీయాలకు అతీతంగా హాజరుకావాలని కోరారు.

## టీడీపీలోకి వలసల జోరు



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** నగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ ఆధ్వర్యంలో ఆదివారం పుత్తూరు పట్టణ నివాసి కేహెచ్‌ఆర్ వ్యాపార సంస్థల అధినేత కోలా సుధాకర్, జలకం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు, గాలి భాను వ్యక్తిత్వం మమ్మల్ని పార్టీలోకి చేర్చాయ్ అన్నారు. గాలి భాను విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అనంతరం గాలి భాను వారికి తెలుగుదేశం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ధనపాల్, చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ యుగంధర్, బీసీ సెల్ అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు టిఎన్‌టియుసి అధ్యక్షులు రావిళ్ళ మాధవ నాయుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**సోమల, మేజర్‌న్యూస్:** మండలంలోని పొదలగుంటపల్లె పంచాయతీ తుగడంవారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో 2012-13 వ సంవత్సరంలో ఎనిమిదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనాటి తీపి గుర్తులను నేమరుసుకుంటూ ఒకరినోకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకోని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా నాడు విద్య నేర్పిన గురువులు జీసీకే ప్రసాద్, వెంకటరమణారెడ్డి, ఎస్.రమణ, జహంగీర్, ప్రభాకర, వెంకటరమణ స్థానిక ఎంపీటీసీ, వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, సర్పంచ్ జయరాంని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుజాత, హెచ్ఎం శ్రీనివాసులు, వార్డు మెంబర్లు ఉప్పరోళ్ల మణి, పాపయ్య, పాఠశాల తల్లిదండ్రులు కమిటీ మాజీ చైర్మన్ అమరనాథ్, పూర్వ విద్యార్థులు దేవేంద్ర, హేమంత్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు వితరణ

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అనుబంధ విభాగమైన మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, సత్యవేడు పంచాయతీ కార్యాలయం నందు పనిచేయుచున్న పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. సత్యవేడు దేవాంగ సంఘం వార్షికోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేసినట్టు రాష్ట్ర దేవాంగ సంఘం ఉపాధ్యక్షుడు మన్నెముద్దు శ్రీనివాసులు తెలిపారు. సత్యవేడు దేవాంగ సంఘం అధ్యక్షులు జక్కల పాండురంగయ్య, ప్రధాన కార్యదర్శి యారాశి మురళీకృష్ణల అనుమతితో ప్రతినిధిగా మన్నె సోమశేఖర్, మన్నె సుజాతలు పాల్గొని నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాంగ సంఘం కార్యవర్గ సభ్యులు నాప కుమార స్వామి, రాష్ట్ర మీడియా విభాగం ప్రధాన కార్యదర్శి గుత్తి త్యాగరాజు, తిరుపతి జిల్లా ప్రతినిధి మన్నె నటరాజ్, సచివాలయం కార్యదర్శి హరీష్, సిబ్బంది రాజేష్ పాల్గొన్నారు.



# చిన్నగొట్టిగళ్లు ప్రజల ఆదరాభిమానాలు వెలకట్టలేనిది

- ప్రతి చోటా అద్భుత ఆదరణ, విశేష స్పందన
- "పులివర్తి నాని" గెలుపుకు ఖాయమంటున్న గ్రామస్తులు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చిన్నగొట్టిగళ్లు మండలం, చిన్నగొట్టిగళ్లు పంచాయితీ ప్రజల ఆదరాభిమానాలు వెలకట్టలేనిదని, ప్రతి ఇంటా అద్భుతమైన ఆదరణ చూపిస్తున్నారని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. ఆదివారం "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాల్లో భాగంగా ఆయన మండల నాయకులతో కలిసి ఉదయమాణిక్యం పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ , జనసేన నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వినీల్ ఇంటింటికీ తిరుగుతూ మినీ మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు. ఓటమికి కృంగి పోకుండా గడిచిన 5 ఏళ్లుగా నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న పులివర్తి నానిని భారీ మెజారిటీతో గెలుపించుకుంటామని చిన్నగొట్టికళ్లు పంచాయితీ ప్రజలు వినీల్ కు భరోసా ఇచ్చారు.



ఈ 5ఏళ్లలో పరిస్థితులు అధ్వాన్నంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలు పెరుగుదల, కరెంట్, పెట్రోల్, డీజిల్ ధరలు మోత.. చెత్త పన్ను వంటి వాటితో నిరుపేద, మధ్య తరగతి వర్గాలు నలిగిపోతున్నాయని పులివర్తి వినీల్ అన్నారు. రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, అలాగే చంద్రగిరిలో ఎమ్మెల్యేగా పులివర్తి నానిని గెలిపించుకోవాలని వినీల్ కోరారు.

## చంద్రబాబు విజయం కోసం కలసి కట్టుగా పని చేస్తాం



కుప్పం, మేజర్‌న్యూస్: టిడిపి అధినేత చంద్రబాబు విజయం కోసం తామంతా కలిసికట్టుగా పనిచేస్తామని జనసేన పార్టీ కుప్పం ఇంచార్జ్ నరేష్ పేర్కొన్నారు. జనసేన పార్టీ కుప్పం కార్యాలయంలో ఆదివారం పలువురు వీర మహిళలు జనసైనికులు పార్టీలో చేరారు. పొత్తు ధర్మంలో భాగంగా కుప్పంలో చంద్రబాబు విజయానికి జనసైనికులు టిడిపి శ్రేణులతో కలిసి ముందుకు సాగాలని నరేష్ పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ కోసం ప్రతీ ఒక్కరు కష్టపడాలని వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును అఖండ విజయంతో గెలిపించడానికి జనసైనికులు చెయ్యి చెయ్యి కలపాలి అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నవనీత, పవన్ మహేష్, సుధాకర్, సురేష్, దేవ, లోకేష్, బాలు, శంకర్, రాహుల్ జనసైనికులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే స్వర్ణాంధ్రప్రదేశ్ సాధ్యం-డాక్టర్ థామస్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చంద్రబాబు నాయుడు తోనే స్వర్ణాంధ్రప్రదేశ్ సాధ్యమని గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ వి ఎం థామస్ అన్నారు. ఆదివారం వెదురుకుప్పం మండలంలోని బొమ్మేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, ఆ దిశగా జనసేన, బిజెపి పార్టీలతో ఉమ్మడిగా పాలన ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతోందని, దీనిని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని, రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం ప్రజలు చెప్పే పరిస్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేకపోయారని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలిపారు. అన్ని వర్గాల వారిని అనగదొక్కే ప్రయత్నంలో నారాయణస్వామి వ్యవహరించడం దారుణమన్నారు. అభివృద్ధి పనులు చేయలేని నారాయణస్వామి తన కుమార్తెకు ఓట్లు అడిగే హక్కు కోల్పోయారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగం తాండవిస్తోందని, దీంతో నిరుద్యోగులు ఉద్యోగాల కోసం నానా



తండాలు పడుతున్నారని ఆయన చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే గంగాధర నెల్లూరులో పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యను నివారిస్తానని ఆయన తెలిపారు. జనసేన, బిజెపి పార్టీలు రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీతో కలిసి పని చేయడం శుభపరిణామం అన్నారు. కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కామసాని లోకనాథ్ రెడ్డి, జనసేన గంగాధర నెల్లూరు సమన్వయకర్త యుగంధర్, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చంద్, క్లస్టర్ ఇంచార్జ్ మోహన మురళి, నాయకులు యతీశ్వర్ రెడ్డి, భాస్కర్ నాయుడు, గుండయ్య, నిధి తదితరులు పాల్గొన్నారు.



## బోయకొండ గంగమ్మకు అమావాస్య పూజలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. అమ్మవారిని ఆలయ అర్చకులు అత్యంత సుందరంగా అలంకరించారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలనుండి సుమారు 7000మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రమౌళి తెలిపారు. వీరికి చైర్మన్ నాగరాజ రెడ్డి, ఈ.ఓ చంద్రమౌళి,అధికారులు ఉచిత ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోండి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పిడిఎస్ బియ్యం దేశ వ్యాప్తంగా కేంద్రం ఇస్తుంటే ఆ బియ్యం పక్క దారి పట్టించి అక్రమంగా వ్యాపారం చేస్తున్న వారిపై అధికారులు కఠనచర్యలు తీసుకోవాలని ఉత్తరాది హరిప్రసాద్ డిమాండ్ చేశారు. పిడి ఎస్ బియ్యం తరలింపుల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతిఒక్కరికి 5 కిలోలచొప్పున ఉచితబియ్యం పథకం కేంద్రం ఇస్తుంటే చాలామంది లబ్ధిదారులు తక్కువధరకే అమ్మేస్తున్నారని వాపోయారు. ఉచితబియ్యం అమ్ముతున్న వారిపైకూడా చర్యలు తీసుకోవాలని కోరారు. రెవెన్యూ శాఖ పట్టుబడిన రేషన్ బియ్యం ఎవరివద్ద కొన్నారో వారిపై ఒకరిద్దరిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు తూతూమంత్రంగా కాకుండా లైసెన్స్‌లు రద్దు చేయాలని, వాహనాలద్వారా కొనుగోలు చేసి తెచ్చి అమ్ముతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## టీడీపీలో చేరిన మాజీ సర్పంచ్, వైసీపీ శ్రేణులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని సామగుట్ట పల్లి చెందిన మాజీ సర్పంచ్ హనుమప్ప భార్య జయకాంతమ్మ కుటుంబంతో పాటు 20 మంది యువకులు ఆదివారం టిడిపిలో చేరారు. వైసిపి నుండి టిడిపిలో చేరిన వారికి టిడిపి కుప్పం ఇంచార్జ్ మునిరత్నం, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్‌లు పార్టీ కండువాతో స్వాగతం పలికారు. సామగుట్టపల్లిలో ప్రజా మద్దతు ఉన్న హనుమప్ప కుటుంబం టిడిపిలో చేరడం పట్ల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు.



# మానవుడు మానవునిగా గుర్తించి గౌరవించడమే మానవ హక్కులు

**- మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే హై కోర్టుకు, సుప్రీంకోర్టుకు వెళ్లడానికి భారత రాజ్యాంగం వీలు కల్పించింది**
**- హైకోర్టు న్యాయవాది మల్లా సత్యనారాయణ**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** మానవ హక్కులు మానవునికి ప్రకృతి సిద్ధంగా, సహజ సిద్ధంగా వచ్చి ఉండి మనిషి మనుగడకు అనివార్యమైన కనీస హక్కులు అని, ఈ హక్కులను రక్షించడానికి కేంద్ర మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఉన్నాయని ఈ మానవ హక్కులను పరి రక్షించడం ప్రభుత్వాల బాధ్యతని హైకోర్టు న్యాయమూర్తి మల్లా సత్యనారాయణ స్పష్టం చేశారు. తిరుపతిలో జాతీయ ఫోరం ఫర్ ఆర్.టి.ఐ రాష్ట్ర అధ్యక్షురాలు నడిమింటి చంద్రకళ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సమాచార హక్కు చట్టం-2005, మానవ హక్కుల పరిరక్షణపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మల్లా సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మానవ హక్కుల అనేది మనిషికి ప్రకృతి సిద్ధంగా వచ్చేవి అన్నారు. ఇతర చట్టబద్ధమైన హక్కులతో పాటు మానవ హక్కులు మానవుని జీవన విధానంలో అంతర్భాగమై ఉన్నాయన్నారు. వీటిని ఏ ప్రభుత్వాలు సృష్టించలేవు, కల్పించాలేవు, సవరించలేవు,రద్దు చేయలేవని ప్రభుత్వాలు చేయ వలసినదల్లా ఈ హక్కులకు చట్టబద్ధత కల్పించి రక్షణ కల్పించడమే విధి అన్నారు. ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబర్ 10వ తేదీన విశ్వవ్యాప్త మానవ హక్కుల ప్రకటన జారీ అయిన విషయాన్ని గుర్తు చేశారు. అందరూ సమానమని ప్రతి మనిషికి "సమానమైన హక్కు" కల్పించే ఒక అధికార పత్రమే ఈ డిక్లరేషన్ అని అన్నారు జాతి కుల మత వర్గ వర్ణ లింగ భేదాలు లేవు అనేది దీన్ని బట్టి తెలుస్తుంది అన్నారు. అలాగే మనదేశంలో 1993లో ప్రొటెక్షన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ యాక్ట్, 1993 ను కేంద్రం ప్రభుత్వము జారీ చేసింది అన్నారు. తద్వారా మానవ హక్కులకు ఉల్లంఘన జరిగితే ఎన్‌హెచ్ ఆర్‌సి కమిషన్‌కి, స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ కి ఆన్లైన్ ద్వారా వెబ్సైట్‌లో ఓటీపీ ద్వారా ఫిర్యాదు చేసుకోవచ్చని చెప్పారు, అయితే వీటిని అటు పార్లమెంట్లో ఇటు అసెంబ్లీలో ప్రవేశ పెట్టవచ్చునని అయితే దాని గురించి ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని తెలియజేశారు.మానవ హక్కులకు ఉల్లంఘన జరిగితే రాజ్యాంగం కల్పించిన ఐదు రకాల రిట్స్ ద్వారా మానవ హక్కులను సాధించుకోవచ్చునన్నారు. మన హక్కులకు భంగం కలగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేధావులు న్యాయవాదులు సమస్త ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు.




# శ్రీ శక్తి పీఠంలో తిరుమల టీటీడీ ఈవో

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువు సమీపంలో గల శ్రీ శక్తి పీఠంలోని శ్రీ మరకత శక్తి కాళీదేవి అమ్మవారిని తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ఏవి ధర్మారెడ్డి ఆదివారం అమావాస్య సందర్భంగా దర్శించుకుని అనంతరం ముడుపులు చెల్లించుకున్నారు. అలాగే శ్రీ శక్తి పీఠం ఆవరణలోని శ్రీ ప్రత్యంగిర దేవి శ్రీ వారాహి దేవి అమ్మవారు, శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు, దశమహా దేవతామూర్తులను దర్శించుకున్నారు. పీఠం అర్చకులు ధర్మారెడ్డిని వేద స్వస్తి తో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శేష వస్త్రాలతో ఆశీర్వాదాలు అందించారు. అమ్మవారి తీర్థ ప్రసాదలను అందించారు. ఆదివారం అమావాస్య పురస్కరించుకొని శ్రీ శక్తి పీఠంలో ఆరోగ్యం కోసం మార్తాండ బైరవ హెూమం, శత్రు పీడ నివారణ కోసం శ్రీ కాళీ కాల బైరవ హెూమం, శ్రీ అధర్వణ ప్రత్యంగిర వారాహి హెూమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు వందల మంది పాల్గొని అమ్మవార్ల దర్శనం తో పాటు తీర్థప్రసాదాలను అందుకున్నారు.



# కొమరగుంటలో వైభవంగా జల్లికట్టు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని కొమరగుంట గ్రామంలో జల్లికట్టు ఆదివారం వైభవం జరిగింది. జల్లికట్టును వీక్షించడానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కోడెగిత్తలు ను అందంగా తీర్చిదిద్దారు. వాటి కొమ్ములకు వివిధ ఆకృతులతో కూడిన పట్టీలను కట్టారు. కోడెగిత్తలను యువకుల పైకి వదిలారు. కోడిగిత్తలు జనం పైకి పరుగులు తీయడంతో యువకులు బేజారుపడ్డారు. జల్లికట్టులో పాల్గొనడానికి వివిధ ప్రాంతాల నుండి కోడిగిత్తలను కొమరకుంట గ్రామానికి తరలించారు. జల్లికట్టుతో ఆ గ్రామం జనసంద్రంగా మారింది.





# శ్రీకపిలేశ్వరాలయంలో వైభవంగా త్రిశూలస్నానం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన ఆదివారం ఉదయం త్రిశూలస్నానం వైభవంగా జరిగింది. ఉదయం శ్రీ నటరాజ స్వామివారు సూర్యప్రభ వాహనంపై ఊరేగింపుగా అన్నారావు సర్కిల్ వరకు వెళ్లి తిరిగి ఆలయానికి చేరుకున్నారు. భక్తులు కర్పూర హారతులు సమర్పించారు. ఆ తరువాత అర్చకులు శాస్త్రోక్తంగా త్రిశూలస్నానం నిర్వహించారు.. శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆయుధమైన త్రిశూలానికి స్నపన తిరుమంజనం నిర్వహించి శాంతి చేకూర్చారు. పూర్ణాహుతి, కలశోద్వాసనం, మూలవర్లకు కలశాభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు ధ్వజావరోహణంతో శ్రీకపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. రాత్రి 8 నుండి 10 గంటల వరకు రావణాసుర వాహనసేవ జరిగింది. హరిబ్రహ్మాదులకే లభ్యం గాని పవిత్రపాదపద్మాలను హృదయ చక్రంలో నిలుపుకొని నిత్యం ధ్యానం చేసిన రాక్షసభక్తుడు రావణుడు. తపస్సంపన్నుడైన రావణుడు పర స్త్రీని చెరబట్టడమనే దుర్మార్గానికి పాల్పడటం, శిష్టులైన దేవతలకు హాని తలపెట్టడం వల్ల రామబాణానికి హతుడయ్యాడు. ఇలాంటి రావణుడిని వాహనంగా చేసుకుని శ్రీకపిలేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్ర బాబు, ఏఈఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.





# సిద్ధం సభకు భారీగా బయదేరిన కార్యకర్తలు

**- చంద్రగిరి నుంచి 150 బస్సులు, 200 కారులు - జగన్‌కు జేజేలు పలికితే బయలుదేరిన కార్యకర్తలు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** బాపట్ల జిల్లా అద్దంకిలో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదివారం నిర్వహించిన సిద్ధం సభకు చంద్రగిరి నియోజకవర్గంలో నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు బయలుదేరి వెళ్లారు. చంద్రగిరి నియోజకవర్గంలో 150 బస్సులు, 200 కార్లు ఏర్పాటు చేసి కార్యకర్తలను తరలించారు. చంద్రగిరి మండలంలో పంచాయతీకి రెండు బస్సులు, రెండు కార్లు పంచాయతీకి 120 మందిని కార్యకర్తలు సిద్ధం సభకు బయలుదేరి వెళ్లారు. చంద్రగిరిలో పార్టీ నాయకులు జెండా ఊపి బస్సులను బయలుదేరిపించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ కన్వీనర్ మస్తాన్, ఎంపీటీసీ సభ్యుడు దెయ్యాల మాధవరెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షుడు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఒంగోలు సమీపములను మేదరమెట్ల వద్ద జరుగుతున్న సిద్ధం సభకు ఇంత భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. చంద్రగిరి నియోజకవర్గం రోల్ మోడల్‌గా జగనన్నకు గెలుపును బహుమతగా ఇస్తామన్నారు. సిద్ధం సభకు వచ్చిన జనాలు చూసి ప్రతిపక్ష పార్టీలకు పిచ్చెక్కిపోతుందని, అందుకే పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని తెలిపారు. చెవిరెడ్డి కుటుంబ సభ్యులు చంద్రగిరిలో ఎమ్మెల్యేగా, ఒంగోలులో ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలుపొందడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ప్రసాద్ రెడ్డి, షేటు, ఆర్ఎస్ మస్తాన్, హారినాథ్ పాల్గొన్నారు.



# టీటీడీలో జీవో 114ను వెంటనే అమలు చేయాలి

**- ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు జీవో నెంబర్ 114 విడుదల చేశారని, జీవో ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేస్తూ ఉత్తర్వులను వెంటనే అమలు చేసి వందలాది మంది టీటీడీ కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని టిటిడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 7 తేదీ హెల్త్ మెడికల్ ఫ్యామిలీ శాఖ జీవో నెంబర్ 114 ను విడుదల చేసి సుమారు 362 మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడం జరిగిందన్నారు. జీవో అమలులోకి వచ్చి దాదాపు నాలుగు నెలలు కావస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ఇంతవరకు రెగ్యులర్ చేయకపోవడం బాధాకరమన్నారు. ఈ జీవోలో ఏదైనా నిబంధనలు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి అడ్డంకిగా ఉంటాయో అటువంటి నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.



జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు
(బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 6301107116

## మూలన పడుతున్న డీజిల్ ఇంజిన్లు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో ఒకప్పుడు విద్యుత్ లేకపోయినా బావులనుండి నీటిని తోడటానికి ఏదైనా గానుగ ఆడట్కానికి, విత్తనాలనుండి నూనె తీయ్యడానికి గతంలో డీజిల్ ఇంజన్లు వాడేవారు. ప్రస్తుతం అన్నీ విద్యుత్ మోటార్లు వచ్చేశాయి కాబట్టి ప్రస్తుతం డీజిల్ ఇంజన్లు వాడేవారు కనుమరుగయ్యారు. చౌడేపలికి కూత వేటదూరంలో కనూ డీజిల్ ఇంజన్లు ఉపయోగించి నూనె తీయడం జరుగుతుంది. ఈ సందర్భంగా అక్కడ గల పెద్దాయన్ను మా దినపత్రిక విలేకరి అడగ్గా నవ్వుతూ ఇప్పుడు ఎవరు వాడుతారండి ఇలాంటివి అంతా టెక్నాలజీ పెరిగిందని చెప్పాడు.



# ఆధునాతన వ్యాపార పోకడలను అవలంబించాలి : వీసీ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతీ మహిళ విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్, ఐ.సి.ఎస్.ఎస్.ఆర్ స్పాన్సర్ చేసిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో "ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ బిజినెస్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ ఇన్ డిజిటల్ వరల్డ్ ", ఆదివారం సావేరి సెమినార్ హాల్లో ఘనంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళ వర్సిటీ విసి ఆచార్య డి. భారతి హాజరై మాట్లాడారు. హాజరయ్యారు. ఈ వ్యాపారం విజయవంతం కావాలంటే మనం మార్పులను స్వీకరించాలి, ఏ.ఐ వంటి అత్యాధునిక సాంకేతికతలను స్వీకరించడం చాలా ముఖ్యం అయితే కొత్త అంతర్దృష్టులను అన్వేషించాలన్నారు. సాంకేతికత, మానవ కేంద్రీకరణ మధ్య మనం సమతుల్యతను కలిగి ఉండాలని సూచించారు. అలాగే ఈ సమావేశానికి గౌరవ అతిథిగా ఉన్నత విద్యా మండలి వైస్ చైర్ పర్సన్ ప్రొఫెసర్ పి.ఉమామహేశ్వరీదేవి హాజరయ్యారు. అసెంబ్లీని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేయడానికి భవిష్యత్తు కోసం నిబద్ధత అవసరం, దార్శనికత ఉండాలి. విద్యావంతులుగా మనము విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం వారి సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయవచ్చు. సృజనాత్మకతతో ఇన్నోవేషన్ మొదలవుతుందని, ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఉపాధ్యాయులుగా, ఫలితాలను మెరుగుపరిచే ఉత్సుకత, సృజనాత్మకతకు సంబంధించి విద్యార్థుల్లో మనస్తత్వాన్ని పెంపొందించాలన్నారు. డిజిటల్ మార్కెటింగ్‌తో స్టార్టప్‌ను నడపడంపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులకు గ్లోబల్ ఎక్స్‌పోజర్‌ను అందించే ఏ.పి.ఎస్.సి.హెచ్.ఈ, ఎడెక్స్ మధ్య అవగాహన ఒప్పందాన్ని నొక్కి చెబుతూ ఈ విషయంలో ఏ.పి.ఎస్.సి.హెచ్.ఈ తీసుకున్న కార్యక్రమాల గురించి కూడా ఆమె ప్రస్తావించారు. కాన్ఫాబ్ 360 డిగ్రీ ఫౌండర్, సీఈఓ



డాక్టర్ నిష అయేద్దే మాట్లాడుతూ మీ వద్ద సమస్యకు పరిష్కారం ఉందా, మీరు ఒక పరిష్కారాన్ని గుర్తించి దానిని అమలు చేయగలిగితే మీరు ఒక వ్యవస్థాపకుడు అవుతారన్నారు. ఓల, స్విగ్గి, జోమటో వంటివి డిజిటల్ టెక్నాలజీ ఎంటర్ ప్రెన్యూర్షిప్‌కు ఉదాహరణలు, ఇవి గరిష్టంగా ప్రజలకు చేరువ అవుతున్నాయని తెలిపారు. ఈ జర్నల్స్‌లో పరిశోధనా కథనాలను ప్రచురించేటప్పుడు ఫీడ్‌బ్యాక్ న్ని కొంతమంది అందిస్తారు, చాలా మంది అందించరు అన్నారు. ఫీడ్‌బ్యాక్ ప్రచురణకు ఎందుకు నిరాకరించబడిందో మనకు తెలియదు, మూడు సంవత్సరాల క్రితం కాన్ఫాబ్ 360 అని పిలువబడే ఒక కంపెనీ నా చేత ప్రారంభించబడింది, భారతీయ అధ్యాపకులకు మార్గదర్శకత్వం అందించడానికి జర్నల్ హౌస్‌లతో కనెక్ట్ చేయడం ద్వారా ఈ సమస్యను పరిష్కరింపబడుతుందన్నారు. ఒక వ్యాపారవేత్తగా చాలా ఓపికతో ఉండాలి. ఈ కార్యక్రమంలో కాన్ఫరెన్స్ డైరెక్టర్ పోఫెసర్ జె. కాత్యాయనీ, ఎంబిఎ విభాగం హెచ్ఓడి ప్రొఫెసర్ పి.విజయలక్ష్మి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యవేడు దేవాంగ సంక్షేమ సంఘం వార్షికోత్సవం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు దేవాంగ సంక్షేమ సంఘం వార్షికోత్సవమును ప్రభుత్వ బాలూర పాఠశాల ఆవరణలో సంఘం అధ్యక్షులు జక్కుల పాండురంగయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంకు రాష్ట్ర కమిటీ ప్రతినిధులుగా మన్నెముద్దు శ్రీనివాసులు, నాప కుమారస్వామి, గుత్తి త్యాగరాజు అతిధులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన, గణపతి,దేవాంగ మూల పురుషుడు దేవల మహర్షి,శ్రీ చౌడేశ్వరి దేవికి పూజలు నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి యారాశి మురళీకృష్ణ సంఘం నివేదిక ను చదివి వినిపించారు.ఇటీవల శివైక్యం పొందిన దేవాంగులకు నివాళులు అర్పించారు.సంఘం లావాదేవీల జమ ఖర్చులు వార్షిక నివేదికను కోశాధికారి పోజుల రవిబాబు తెలియజేసారు. దేవాంగ కురువృద్ధులు బీరక పద్మమ్మ(87), జక్కుల సాగర మూర్తి(85),పోజుల చెంగళయ్య శెట్టి(88)లను ఘనంగా సత్కరించారు. పలు తీర్మాణాలు చేసి,ఆమోదం పొందారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఐక్యత ముఖ్యంగా, సమ సమాజంలో అన్ని రంగాల్లో రానిస్తూ కీర్తి ప్రతిష్టలు పొందాలని సూచించారు. దేవాంగ సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తూ జక్కుల పాండురంగయ్య,జక్కుల సాగరమూర్తి చెరో ఐదు వేలు చొప్పున పది వేలు రూపాయలు నిధికి ప్రకటించారు.



కార్యక్రమంలో హాజరైన వారికి లాటరీ పద్దతిలో ఆశ్చర్యకరమైన బహుమతి ఒకరికి అందజేయడం జరిగింది. వందన సమర్పణతో కార్యక్రమంను ముగించారు.ఈ కార్యక్రమంలో పృథ్వి త్రివిక్రమ్, శివయ్య, చెంచులయ్య,సజ్జ శివానందం, బండారు మోహన్ బాబు, ఉదయ్ కుమార్, మధుబాబు, యుగంధర్, జక్కుల శివానందం, మన్నెబాబు, బాబు, అయ్యప్ప, గిరి, చెంచుబాబు జె. వెంకట్ పి. వెంకటేశ్వర్లు బి. హేమంత్ కుమార్ కె. జనార్దన్ కె. హేమభూషణం ఎం.రవి జె. సుధాకర్ వి. వీరభద్రం పి. సుబ్రహ్మణ్యం జె. హేమంత్ ఎం. ర్గాము కె. తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీమాతా బాలికల ఆవాస మొదట వార్షికోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కోవిడ్ సమయంలో తల్లిదండ్రులు కోల్పోయి, లేదా తల్లి లేక తండ్రి కోల్పోయిన ఆడపిల్లలకు చేయుత అందించలన్న లక్ష్యంతో తిరుపతిలోని కేసవా సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీమాత బాలికల ఆవాసాన్ని ఏడాది క్రితం ప్రారంభించారు. ఈ మేరకు శ్రీమాతా బాలికల ఆవాసం మొదటి వార్షికోత్సవ వేడుకలు ఆదివారం రైల్వే కాలనీలోని సరస్వతి విద్యా మందిర్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రస్తుతం ఈ ఆవాసంలో 6 మంది బాలికలు చదువులను అభ్యసిస్తున్నారు. ఈ కార్యక్రమానికి చిన్మయ ఆశ్రమంకు చెందిన స్వామిని పవిత్రనంద సరస్వతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించగా నిర్వాహకులు మాట్లాడుతూ కోవిడ్ మహమ్మారి అనేకమంది జీవితాలను చిన్నాభిన్నం చేసిందని పేర్కొన్నారు. అందులో తల్లిదండ్రులు కోల్పోయిన అనాధలు ఎంతో మంది ఉన్నారన్నారు. అలాంటి బాలికలకు చేయూతని అందించాలన్న సంకల్పంతో ఏడాది క్రితం శ్రీమాతా బాలికల ఆవాసం ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రస్తుతం ఇందులో ఆరు మంది విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి అన్నివిధాలా అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. తల్లి లేక తండ్రి కోల్పోయిన పిల్లలను తమ ఆవాసంలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీమాతా బాలికల ఆవాసం అధ్యక్షులు భాస్కర్ రావు, ఇండియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ లలిత, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు మనోహర్, కార్యదర్శి వెంకటాచలం, బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి, పెనుబాల చంద్రశేఖర్, అక్కిపల్లి మునికృష్ణయ్య యాదవ్, సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.



# రైతులకు అండగా చెవిరెడ్డి కుటుంబం

**- వారపు సంతలో వెయ్యి మందికి అన్నదానం**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి రైతుకు అండగా చెవిరెడ్డి కుటుంబం ఉందని చంద్రగిరి ఎంపీటీసీ సభ్యుడు దెయ్యాల మాధవరెడ్డి అన్నారు. చంద్రగిరి వారపు సంతలో ఎమ్మెల్యే



డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో వేయ్యిమందికి రైతులకు, మహిళలకు, సంతకొచ్చు వారికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా చంద్రగిరి సంతలో అన్నదానం చేస్తున్న చెవిరెడ్డి కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని ఆయన కోరారు. వివిధ గ్రామాల నుంచి వ్యాపారాల కోసం వచ్చే రైతులకు, సంతలో సరుకులు కోసం వచ్చు ప్రజలు, మహిళలు ఆకలితో పోరాదని ప్రతి గ్రామంలో సంత జరుగు వేళల్లో అన్నదానం చేయడం గొప్ప విషయం అన్నారు. చెవిరెడ్డి కుటుంబం నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఆదరిస్తూన్నారని తెలిపారు. వ్యాపారులు మహిళలు ఎంతో ఆనందంగా భోంచేసి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తానాటి చంద్రశేఖర్ రెడ్డి, మట్టి రెడ్డి నవీన్ రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఐజేకే జిల్లా అధ్యక్షుడుగా నెల్లూరు కృష్ణమూర్తి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇండియా జననాయక కచ్చి పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా నెల్లూరు కృష్ణమూర్తిని నియమించినట్లు ఆ పార్టీ ఇలిండియా ఉపాధ్యక్షుడు టి.ఆనందమురుగన్ తెలిపారు. ఆదివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీ సేవలను తమిళనాడుకే పరిమితం కాకుండా దేశ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని ప్రజలకు కులమతాలకు అతీతంగా సేవలు అందించాలనే లక్ష్యంగా ఆయా జిల్లాల కమిటీని ఎంపిక చేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా నెల్లూరు కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పూల మునికృష్ణను నియమించినట్లు తెలిపారు. వీరు జిల్లాలో ప్రజల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి శ్రమిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శులకు ఆయన నియామక పత్రాలు అందించి అభినందించారు. ఈ సమావేశంలో ఐజేకే ఆలిండియా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎన్.రమేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్నాథం, ఎం.శక్తి, డాక్టర్ ఆర్.గోపినాథ్, గీత, బండి సుబ్రమణ్యం పాల్గొన్నారు.



## మంత్రి పెద్దిరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు

**శాంతిపురం మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో రామకుప్పం మండల కేంద్రం నందు శ్రీ భక్త కనక దాసు, క్రాంతివీర సంగోళ్ల రాయణ విగ్రహ విష్కరణ, శాంతిపురం మండలం, తులసినాయుడు పల్లి గ్రామం నందు వడ్డెర కుల భవనంకు శంకుస్థాపన, కుప్పం మున్సిపాలిటీ లో పురపాలక సంఘం ఆధ్వర్యంలో రాజన్న క్యాంటీన్, జిల్లా సహకార సంఘం బ్యాంక్ ను ప్రారంభోత్సవం, కుప్పం చెరువు కు సేపిటి వాల్‌ను ఎమ్మెల్సీ భరత్, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు,యం పి.రెడ్డెప్ప, పలమనేరు ఎమ్మెల్యే యన్.వెంకటే గౌడు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ లతో కలసి రాష్ట్ర విద్యుత్, అటవీ,గనులు భూగర్భ శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శంఖుస్థాపన, పారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నారు.











# కుప్పంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవ దృశ్యమాలిక















ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు

## ఇంటింటికి కమలం నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు

**బిజెపి శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపు మేరకు రాష్ట్ర కార్యదర్శి శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్జి కోలా ఆనంద్ కుమార్ శ్రీకాళహస్తి పట్టణం 5 వ వార్డు బహుదూర్ పేట నందు ఇంటింటికి నరేంద్ర మోడీ కోలా ఆనంద కుమార్ కరపత్రాలు పంచుతూ ఈ నియోజకవర్గానికి కేంద్ర ప్రభుత్వం అనేక విధాలుగా సంక్షేమం అభివృద్ధి పథకాలను ఇస్తున్నారని ఉచిత రేషన్ బియ్యం, ప్రతి మనిషికి 5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా, విశ్వకర్మ యోజన పథకం,వృద్ధులకు పెన్షన్లు,పేదలకు ఇల్లు, ప్రతి ఇంటికి నీరు, మరుగుదొడ్లు, ఇలాంటివి ఎన్నో చేస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేస్తూ కేంద్రంలో మరొక్కసారి ఆంధ్రాలో ఒకసారి అవకాశం ఇవ్వాలని నినాదంతో, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కోలా ఆనంద్ కుమార్ ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరడమైనది. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమర్నాథ్, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిలుమద్దు వాసు యాదవ్, పుణ్యం ఢిల్లీ కుమార్, జ తదితరులు పాల్గొన్నారు.

## కోలా ఆనంద్ కి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం కల్పించండి

**మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, అసెంబ్లీ కో - కన్వీనర్**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, రాష్ట్ర కార్యదర్శి–అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ సూచనలుతో శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం నందు గల కొత్తకండ్రిగ గ్రామంలో మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య ఆధ్వర్యంలో కార్యకర్తలుతో కలసి విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా కోలా ఆనంద్ గెలుపు కోరుతూ ఇంటింటికీ వెళ్ళి నరేంద్రమోదీ సంక్షేమ పథకాల కరపత్రాలు, కాలెండర్లు పంపిణీ చేస్తూ కేంద్రానికి నరేంద్రమోదీ కోరకు "శ్రీకాళహస్తి నియోజకవర్గానికి కోలా ఆనంద్ కోరకు కమలం గుర్తుకే ఓటు వేయడం వలన డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పడి శ్రీకాళహస్తి నియోజకవర్గం అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కారు వలన శ్రీకాళహస్తి దేశంలోనే అభివృద్ధి, సంక్షేమంలో అగ్రగామి ఏర్పడుతుందని అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేదం కృష్ణయ్య, మండల ప్రధాన కార్యదర్శి కందాటి మునిరాజ, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు చొక్కాని రవిచంద్ర, మండల ఓబీసీమోర్చా అధ్యక్షులు పుచ్చకాయల రమేష్ యాదవ్, కాశీ రాజనాల పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు

### నో డ్యూ సర్టిఫికెట్ ఇచ్చారు...

### 5 ఏళ్లుగా పొలం డాకుమెంట్‌లు ఇవ్వకుండా అధికారులు తిప్పుకుంటున్నారు



**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్:** వరదయ్యపాలెం మండలం,చావాలి లింగమ నాయుడు పల్లి కి చెందిన రైతు కంటిపల్లి చెంగయ్య(బోర్ చెంగయ్య)తన పొలం పత్రాలు తీసుకుని క్రాప్ లోను,ఆవుల లోను(ఎల్టి)తీసుకున్నారు.తీసుకున్న లోను వాయిదాల పద్దతిలో జమ చేయడం జరిగిందన్నారు.అందుకుగాను సెప్టెంబర్ 2019 లో నో డ్యూ సర్టిఫికెట్ ఇచ్చారని చెంగయ్య అన్నారు.నో డ్యూ సర్టిఫికెట్ ఇచ్చారు అంటే ఋణం లేనట్టే కదా!మరి ఋణం లేనప్పుడు తన ఋణం (లోను) తీసుకున్నప్పుడు తనఖా పెట్టిన డాకుమెంట్స్ ను తిరిగి ఇవ్వాల్సి ఉండగా...2024 మార్చి నెల నడుస్తున్నప్పటికి ఇప్పటివరకు తన డాకుమెంట్లు తనకు ఇవ్వడం లేదని కంటిపల్లి చెంగయ్య(బోరు చెంగయ్యా) ఆవేదన చెందారు,మండలం లోని కొందరు నాయకులు తెలియగా పరచగా,వారు పలు సార్లు మాట్లాడినా కూడ పత్రాలు ఇప్పటివరకు అందలేదని తెలిపారు.నో డ్యూ సర్టిఫికెట్ ఇచ్చి,సంబంధిత డాకుమెంట్స్ ఇవ్వని అధికారిపై చర్యలు తీసుకోవాలి అని చెంగయ్య కోరాడు.దీనిపై సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి, చెంగయ్య కు తన రికార్డులు ఇప్పించాలని ఆయన కోరారు.

## అట్టహాసంగా నూతన సహకార బ్యాంక్ కార్యాలయం ప్రారంభోత్సవం

***పంచాయతీరాజ్, గనుల,***
***అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి***

**పెనుమూరు మేజర్ న్యూస్:** పెనుమూరులో ఘనంగా నిర్మించిన సహకార బ్యాంకును అట్టహాసంగా ఆదివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవా కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా సహకార బ్యాంకు





ఉపయోగాలు ఉంటుందని రైతులు ఈ బ్యాంకు ద్వారా రుణాలు పొంది సకాలంలో చెల్లించి సద్వింయుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు జ్ఞానేందర్ రెడ్డి, చిత్తూరు జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి, ఏఎంసీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి, చిత్తూరు జిల్లా వైయస్సార్ సిపి ప్రధాన కార్యదర్శి దయాసాగర్ రెడ్డి, జిల్లా సహకార బ్యాంకు ముఖ్య కార్య నిర్వహణ అధికారి మనోహర్ గౌడ్, సుబ్రహ్మణ్యం తదితర అధికారులు పాల్గొన్నారు.

పెనుమూరు లో సహకార బ్యాంక్ కార్యాలయం ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.

## ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, తిరుపతి జిల్లా మహిళా అధ్యక్షురాలు శాంతి దుర్గ ఆధ్వర్యంలో ఆదివారం బాలాజీ కాలనీలోని మేక్ మై బేబీ స్కూల్ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధిగా విచ్చేసిన, డి ఆర్ డి ఏ జిల్లా అధికారిణి జ్యోతి మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్ళుటకు, మరింత ప్రోత్సాహం అవసరమని, మహిళా సాధికారత ద్వారానే దేశం అభివృద్ధి చెందుతుందని తెలియజేసారు. మరో అతిధిగా విచ్చేసిన ఉపాధ్యాయ సంఘం లీడర్ నిర్మల మాట్లాడుతూ మహిళల హక్కులను సద్వినియోగపరచుకుని, మరింత ముందుకెళ్లాలని, నేడు అంతరిక్షంలోకి వెళుతున్న వారిలో మహిళల శాతమే అధికంగా ఉందని, అంతరిక్షంలోకి అత్యంత సునాయాసంగా వెళ్ళగలగుతున్న మహిళలను, చట్ట సభలలోకి కూడా అంతే సులభంగా రావడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. డాక్టర్ ఛత్రప్రకాష్ రెడ్డి



మాట్లాడుతూ, మహిళా ఉద్యోగులకు నెలలో కనీసం 5 రోజులు సెలవులు మంజూరు చేయాలని, మహిళలకు మైండ్ పవర్ బలంగా ఉంటుందని తెలిపారు స్కూల్ అధినేత భాస్కర్ రాజు మాట్లాడుతూ, పిల్లలకు చదువుతో బాటు, సామాజిక స్పృహ కూడా చాలా అవసరం అని, మహిళా సాధికారత కోసం, ప్రభుత్వంతో బాటు స్వచ్ఛంద సంస్థలు కూడా మరిన్ని కార్యక్రమాలు జరపవలసిన అవసరం ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా, జగదీష్ చందు, సైబర్ క్రైమ్ మీద అవగాహన కల్పించారు.

అనంతరం మహిళా ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి, జిల్లా మహిళా కారదర్శి నాగమణి, పురుషోత్తం రెడ్డి, జిల్లా అధ్యక్షులు తులసీరామ్, జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, కార్యవర్గ సభ్యులు ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు..

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సందర్భంగా జరుగు బాల్య వివాహాలను నిర్మూలించడంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ గత 15 సంవత్సరాల నుండి కృషి చేస్తున్నది. దీనిలో బాగంగా బాల్యవివాహాల నిర్మూలన కొరకు బండారుపల్లి, వెంకటపాలెం,చింతలపాలెం, పోతుమనుగు%శీ%ట, పల్లం గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగినది. ప్రగతి మండల్ కో ఆర్డినేటర్ శిరీష ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్యవివాహాలు చేసుకోవడం చట్టరీత్యా నేరమని తెలిపారు. చట్టం ప్రకారం అమ్మాయిలు 18 సంవత్సరాలు అబ్బాయిలు 21 సంవత్సరాలు వచ్చేవరకు పెళ్లి చేసుకోకూడదని తెలిపారు. చట్ట ప్రకారం పెళ్లి వయస్సు రాని పిల్లలకు పెళ్ళిళ్ళు చేసినా లేక పెళ్లి ప్రయత్నాలు చేసిన ఎడల వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొనడం జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహాల వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. చిన్న వయసులో బాల్య వివాహాలు చేయడం వలన ఆడ పిల్లలు అనారోగ్యం



పాలవుతారన్నారని తెలిపారు. మహిళా సంరక్ష కార్యదర్శి మాట్లాడుతూ ఆడపిల్లలు ధైర్యంగా ఉండాలని తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్స్ 1098 చైల్డ్ లైన్ లేదా 100 నెంబర్ కి ఫోన్ చేసి వారి సమస్యను చెప్పవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, ఎస్ సి వి మెంబర్లు, సీబీఓ మెంబర్లు వార్డు మెంబర్లు , అంగన్వాడీ టీచర్లు, సచివాలయం స్టాఫ్, ప్రగతి సిబ్బంది వెంకటేష్ పాల్గొన్నారు.

# శంఖారావం సభలు సక్సెస్

## కళ్యాణదుర్గం, రాయదుర్గం, ఉరవకొండలో ఉప్పొంగిన ఉత్సాహం























# 2024 లోనూ జగనన్నే సీఎం

**- నా ప్రాణం ఉన్నంతవరకు జగన్ కే నా మద్దతు**
**- టీటీడీ ఉద్యోగి, వికలాంగుడు రాజేంద్రప్రసాద్ రెడ్డి ఆవేదన**
**- మరో పర్యాయం జగన్ కలిసి ఆశీస్సులు పొందాలని ఆకాంక్ష**

**తిరుపతి రెవిన్యూ, మేజర్‌న్యూస్:** ఏపీలో 2024 ఏప్రిల్ లో జరగనున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో అఖండ మెజార్టీతో వైయస్ జగన్మోహన్ రెడ్డి గెలిసి తిరిగి సీఎం కాబోతున్నారని టీటీడీ ఉద్యోగి వికలాంగుడు రాజేంద్రప్రసాద్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తనకు ప్రాణం ఉన్నంతవరకు వైయస్ జగన్మోహన్ రెడ్డికే పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఎంతోమంది రాజకీయ నాయకులు వచ్చారని వారు మాటలకే పరిమితం అయ్యారని వైయస్ జగన్ చేతుల్లో చూపిస్తున్నారని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏపీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏపీ అభివృద్ధి అన్ని రంగాల్లో రాకెట్ వేగంతో ముందుకు దూసుకు వెళ్తుందని అన్నారు. ఒకప్పుడు వికలాంగుల కు పెన్షన్ రావాలంటే తహసిల్దార్ కార్యాలయాలు గ్రామ సర్పంచులు రాజకీయ నాయకుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఉండేదన్నారు. అయితే నేడు వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటికే పెన్షన్ ఇచ్చే విధానానికి జగన్ శ్రీకారం చుట్టడం అభినందనీయమని తెలియజేశారు. గత మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మాటలకే పరిమితమై కేవలం వందా రెండు వందలు రూపాయలు వికలాంగులకు పెన్షన్ పెంచి వికలాంగులతో ఓట్ల రాజకీయం చేశాడని విమర్శించారు. ఆనాడు స్వర్గీయ ఎన్టీ రామారావు సామాన్య పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా వెలి గారని అటు పిమ్మట వైయస్ రాజశేఖర్ రెడ్డి నేడు వైయ స్ జగన్మోహన్ రెడ్డి ఏపీ ప్రజల మన్న నలను పొందుతున్నారని స్పష్టం చేశారు. నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ బిజెపి ఎన్ని కుట్రల కుతంత్రాలు పన్నినా వై యస్ జగన్మోహన్ రెడ్డి 2024 లో తిరిగి సీఎం కాబోతున్నారన్నారు. ఇప్ప టికే ఓ పర్యాయం వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసి వినతిపత్రం ద్వారా ప్ర భుత్వ సంక్షేమ పథకాలపై అభినందనలు తెల పడంతో పాటు కొన్ని సూచనలు సలహాలు కూడా వికలా ంగుడు రాజేంద్రప్రసాద్ రెడ్డి ఇచ్చిన విష యాన్ని గుర్తు చేశారు. త్వరలో ఎప్పటికైనా వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలుసుకొని ఆ యన ఆశీస్సులు పొందాలని మరికొన్ని సల హా లు సూచనలు ఇవ్వాలనితనకు ఓ ఆకా ంక్ష ఉందని వికలాంగుడు రాజేంద్రప్రసాద్ మీ డియా ఎదుట చెప్పడం విశేషం. అంతే కా కుండా తన చంద్రగిరి నియోజకవర్గంలో రెండు పర్యాయాలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అఖండ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపి ంచామని అలాగే చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఈ పర్యాయం అఖండ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించబోతున్నామని చెప్పా రు.



## ఘనంగా సావిత్రి బాయి పూలే వర్ధంతి



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** రొంపిచెర్ల మండలంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం, ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ లో సావిత్రి బాయి పూలే వర్ధంతిని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్త్రీల పట్ల లింగ వివక్ష, అంటరానితనం, భౌతిక దాడులు, అవమానం, అసమానతలు విపరీతంగా ఉన్న సమయంలో అందరికీ ధైర్యం చెప్పి అండగా ఉన్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ సావిత్రి బాయి పూలే అడుగుజాడల్లో నడవాలని అన్నారు. విద్యావేత్త రఘునాథ్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నారాయణ స్వామి, మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నూరేషా, మల్లెపల్లి వెంకటేష్, రాజన్న, సి.శ్రీనివాసులు, వినాయక, సూరి, బావాజీ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ గెలుపు తధ్యం: ఎంపీపీ



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికలలో వైఎస్సార్సీపీ గెలుపు తధ్యమని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆయన రొంపిచెర్ల స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కలిసి వచ్చిన వైఎస్సార్సీపీ గెలుపును ఎవరు అడ్డుకోలేరని చెప్పారు. రాయలసీమలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 98 శాతం ఓట్లను వైఎస్సార్సీపీ గెలుచుకుంటుందని తెలిపారు. సీఎం జగన్ అమలు చేసిన పథకాలు వలన పేదలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని అన్నారు. ఏపీలో మళ్ళీ వైఎస్సార్సీపీ అధికారంలోకి వస్తుందని, సీఎంగా జగన్ ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. రాజంపేట ఎంపీ గా వెంకట మిథున్ రెడ్డి, పుంగనూరు ఎమ్మెల్యే గా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రికార్డు మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ ఇబ్రహీం ఖాన్, వైఎస్సార్సీపీ నాయకులు శ్రీనాథ నాయుడు, సుధాకర్ రెడ్డి, చిన్న నాగరాజ, లక్ష్మయ్య, సైఫుల్లా ఖాన్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

### టిడిపి తిరుమల కమిటీ నియామకం

## అధ్యక్షులుగా రాజు యాదవ్ ఎంపిక

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...తెలుగుదేశం పార్టీ తిరుమల నూతన కమిటీని జాతీయ అధ్యక్షులు చంద్ర బాబునాయుడు ఆదేశాలు మేరకు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఆదివారం ప్రకటించారు. తిరుమల టిడిపి అధ్యక్షులుగా రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి శివ షణ్ముఘంతో పాటు మరో 19 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ మేరకు నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి తనవంతుగా కృషిచేసి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి తిరుమల క్లస్టర్ ఇంచార్జ్ శ్రీధర్ వర్మ, టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, దంపుర్ భాస్కర్ యాదవ్, బి జి కృష్ణ యాదవ్, తిరుమల ప్రధాన కార్యదర్శి శివ షణ్ముగ, కేశవులు, తిరుమల యువత అధ్యక్షులు రాఘవ, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

